## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు · మండల · నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 88 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శనివారం 8 నవంబర్ 2025 పేజీలు 8 వెల 5.00




## ప్రైవేట్ విద్యాసంస్థల
# తాట తీస్తా

- విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా
- బంద్ పెట్టి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తానంటే ఎలా
- విద్యార్థుల అకడమిక్ ఇయర్ లాస్‌కు ఎవరు బాధ్యులు
- ఫీజులు ఇష్టానుసారం పెంచి రియంబర్స్‌మెంట్‌పై ఒత్తిడి
- రాజకీయ పార్టీల ఉచ్చులో పడి బెదిరిస్తే ఊరుకునేది లేదు
- ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై సిఎం రేవంత్ ఘాటు హెచ్చరికలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబరు 7 : ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమాషా చేస్తే తాటతీస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. విద్య అనేది సేవ.. వ్యాపారం కాదని స్పష్టం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సేవ చేయడం లేదు.. వ్యాపారం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. శుక్రవారం గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఫీజు రీయంబర్స్ మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫీజురీయంబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు ఇటీవల బంద్‌కు పిలుపునిచ్చాయి. ప్రభుత్వం వెంటనే ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశాయి. లేకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించాయి. తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలను కొనసాగించడం చాలా కష్టంతో కూడుకున్నదని ప్రైవేటు విద్యాసంస్థలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు విద్యాసంస్థలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని

2 లో

## వందేమాతరంలో
# ఆత్మవిశ్వాసం

- అది భవిష్యత్‌కు సరికొత్త భరోసా
- వందేమాతరం 150వ స్మారకోత్సవంలో ప్రధాని మోదీ

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబరు 7 : వందేమాతరం శబ్దం విన్నంతనే మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రధాని మోడీ అన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం 150వ స్మారకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అది దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. ఈ గేయం




మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని చెప్పారు. ఈ సామూహిక గేయాలాపన అద్భుత అనుభవం. ఒకే లయ, స్వరం, భావంతో గేయాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని ప్రధాని అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశ ప్రజలకు ప్రేరణనిస్తాయని మోదీ అన్నారు. వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం. ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుంది. మన వందేమాతరం మూలభావం భారత్, మా భారతి అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఒక ప్రార్థన

2 లో

## నేటినుంచి
# తెరుచుకోనున్న కాలేజీలు



- ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కుదిరిన సయోధ్య
- భట్టితో సమాఖ్యప్రతినిధుల చర్చలు
- వెంటనే బంద్ విరమిస్తున్నట్లు ప్రకటన

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 7 : తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై నెలకొన్న సంక్షోభానికి తెరపడింది. ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కతో ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాలు శుక్రవారం జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. ప్రభుత్వ హామీతో సంతృప్తి చెందిన యాజమాన్యాలు తమ సమ్మెను విరమించుకునేందుకు అంగీకరించాయి. దీంతో వేలాది మంది విద్యార్థులకు ఊరట లభించింది. అంగీకారం కుదరడంతో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు శనివారం తిరిగి తెరుచుకోనున్నాయి. శుక్రవారం సాయంత్రం కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో

2 లో

## వీరు ఆదర్శ ఆటగాళ్లు
# ఎలా అవుతారు?

- సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లపై కమిషనర్ ఆగ్రహం

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, నవంబరు 7 : ప్రజాభిమానాన్ని వ్యాపారంగా మలచు కోవడం దారుణమని క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెట్టింగ్ యాప్‌లకు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉంటూ వీరు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకున్నారని మండిపడ్డారు. ప్రేక్షకుల అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారని

2 లో

## హైదరాబాద్ అభివృద్ధికి
# ఆ ఇద్దరే అడ్డంకి

- బ్యాడ్ బ్రదర్స్ ఇద్దరూ అభివృద్ధికి మోకాలడ్డు
- ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ హయాంలోనే నగరాభివృద్ధి
- హైదరాబాద్‌ను డ్రగ్స్‌కు అడ్డాగా చేసిన కెటిఆర్
- నగరంలో 44 చెరువులను కబ్జా చేసిన బిఆర్ఎస్ నేతలు
- జూబ్లీహిల్స్‌లో బిజెపికి డిపాజిట్ కూడా రాదు
- ఎన్నిక ఏదైనా తానే రంగంలో ఉన్నట్లుగా భావిస్తా
- ఓట్లు వేసి గెలిపిస్తే నగరాభివృద్ధికి పెద్దపీట
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబరు 7 : రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఎపిలో 2004-2014 మధ్య కాలంలోనే రాష్ట్రంలో అభివృద్ధి అన్నది కనిపించిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం, మెట్రో రైలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందన్నారు. 2014 నుంచి కేంద్రం లోని భాజపా, రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి.. రాష్ట్రానికి చేసింది శూన్యం. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి

2 లో

## సిఎం రేవంత్‌వి
# బ్లాక్ మెయిల్ రాజకీయాలు

- ఓటర్లను బెదిరించే ధోరణిలో ప్రసంగాలు
- ఓట్లు వేయకుంటే రేషన్ కార్డులు ఇవ్వమనడం దారుణం
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబరు 7 : బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సిఎం రేవంత్ చూస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అంటూ కామెంట్స్ చేశారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే.. జూబ్లీహిల్స్‌లో రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓటమి




భయంతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ మెయిలర్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన

2 లో

## ఫీజు రియంబర్స్‌మెంట్
# ఎత్తేసే కుట్ర

- రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- బకాయిలు చెల్లించకుంటే చదువెలా సాగిస్తారు
- ప్రైవేట్ కాలేజీలకు మా మద్దతు కొనసాగిస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, నవంబరు 7 : ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసే కుట్రలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారని, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగితే.. ప్రైవేట్ కాలేజీ యజమాన్యాలని సీఎం రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేస్తారా..? అని ఫైర్ అయ్యారంటే అరథం చేసుకోవచ్చున్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రతినెలా బకాయిలు చెల్లిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. బకాయిలు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చి మోసం చేసింది

2 లో

# ప్రైవేట్ కాలీజీల సమాఖ్యకు చుక్కెదురు

## – అధ్యాపక సభకు అనుమతి ఇవ్వలేమన్న హైకోర్టు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబరు7 : ఉన్నత విద్యా సంస్థల సమాఖ్యకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించే అధ్యాపక సభకు అనుమతి నిరాకరించింది న్యాయస్థానం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఉన్నందున సెక్యూరిటీ ఇవ్వలేమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ క్రమంలో అధ్యాపక సభ అనుమతి కోసం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. ఈ పిటీషన్‌పై జస్టిస్ శ్రవణ్ కుమార్ విచారణ జరిపారు.




అధ్యాపక సభకు ఎల్బీ స్టేడియం లేదా మరోచోట అయినా ఫర్లేదని అనుమతి ఇవ్వాలని సమాఖ్య లాయర్ కోరారు. అయితే, కాలేజీల బంద్‌ని రాష్ట్ర సర్కార్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది హైకోర్టు. ఈ సభకు అనుమతి ఇవ్వడానికి ఉన్న అభ్యంతరం ఏంటని న్యాయస్థానం ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రక్రియ ముగిసే వరకు హైదరాబాద్ సిటీలో భారీ సభకు అనుమతి ఇవ్వలేమని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో అధ్యాపక సభకు వారం రోజుల తర్వాత అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# బిఆర్ఎస్ నేతల ఇళ్లలో సోదాలు - ఎన్నికల సమయంలో కామన్ అన్న పొన్నం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 7 : హైదరాబాద్‌లో భారత రాష్ట్ర సమితి నేతల ఇళ్లలో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ సోదాలు చేపట్టింది. ఈ అంశంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఎన్నికల సమయంలో సోదాలు సహజమని.. ఎవరి ఇంట్లో అయినా అధికారులు తనిఖీలు చేస్తారని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ పనిచేస్తుందని తెలిపారు. ఎవరిపైనైనా ఫిర్యాదులు వస్తే సోదాలు చేయడం ఎన్నికల సంఘం హక్కు అని తెలిపారు. ప్రతిదాన్ని రాజకీయం చేయడం గులాబీ పార్టీ నేతలకు అలవాటైందని విమర్శించారు. ఇక జూబ్లీహిల్స్‌లో 10 వేల ఓట్లు కూడా భాజపాకు రావని పొన్నం ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి నియోజకవర్గంలోనే ఆ పార్టీని ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శించారు.

## దొంగచాటు అణు కార్యక్రమం పాక్‌కు అలవాటే

మొదటిపేజీ తరువాయి

పాకిస్థాన్ కూడా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. ఆ వ్యాఖ్యలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది. ఈ అంశాలను అంతర్జాతీయ సమాజం దృష్టికి భారత్ ఎల్లప్పుడూ తీసుకెళ్తూనే ఉంటుందని జైశ్వాల్ అన్నారు. వచ్చే ఏడాది భారత్‌లో పర్యటిస్తానని ట్రంప్ చేసిన ప్రకటన గురించి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. దీనిపై ప్రస్తుతానికి తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయని, ఆ జాబితాలో పాకిస్థాన్ ఉందని అమెరికా అధ్యక్షుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయని, వాళ్లెవ్వరూ ప్రశ్నించరని అన్నారు. తాము మాత్రం బహిరంగంగానే చెబుతామన్నారు. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా వాటి జోలికి వెళ్లలేదని.. ఇకపై అలా మిగిలిపోవాలనుకోవట్లేదన్నారు. ఇతర దేశాల మాదిరిగానే తామూ అణు పరీక్షలు నిర్వహిస్తామని ట్రంప్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## పోచారంలో పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా

మొదటిపేజీ తరువాయి

హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు అధికారులు విచారణ చేపట్టారు. కబ్జాకు గురయినట్లు తేలడంతో శుక్రవారం అధికారులు పార్కులో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి, చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేశారు. హైడ్రా చర్యల పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నేటినుంచి తెరుచుకోనున్న కాలేజీలు

మొదటిపేజీ తరువాయి

సమావేశమై, తమకు ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపంలో సుమారు రూ. 1500 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని ప్రస్తావించారు. వారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న భట్టి విక్రమార్క, ప్రభుత్వం తరఫున కీలక హామీలతో సమస్యను సత్వరం పరిష్కరించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే రూ. 600 కోట్లు విడుదల చేసిందని తెలియజేశారు. అంతేకాకుండా, తక్షణమే మరో రూ. 600 కోట్లు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. మిగిలిన రూ. 300 కోట్లను కూడా త్వరలోనే విడుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ విధంగా, యాజమాన్యాలు కోరిన పూర్తి బకాయిలను చెల్లించ దానికి ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. ఈ క్రమంలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చల అనంతరం బంద్ విరమిస్తున్నట్లు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర వృత్తి విద్యా కళాశాలలతో పాటు డిగ్రీ, పీజీ కళాశాలలను ఈనెల 3వ తేదీ నుంచి బంద్ కారణంగా మూతబడ్డాయి. ప్రభుత్వంతో కాలేజీల యాజమాన్యాలు జరిపిన చర్చలు సఫలం కావడంతో కళాశాలలు యథావిధిగా తెరుచుకోనున్నాయి. ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు, పలువురు ఉన్నతాధికారులు చర్చల్లో పాల్గొన్నారు. బకాయిల చెల్లింపుతో ప్రస్తుత సమస్య పరిష్కారమైనప్పటికీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల విషయంలో భవిష్యత్తులో ఇలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికను సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేసి, సకాలంలో పారదర్శకంగా చెల్లింపులు జరిగేలా కొత్త మార్గదర్శకాలను సూచించడానికి త్వరలోనే ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారాన్ని అమలు చేయనుంది.

## వందేమాతరంతో ఆత్మవిశ్వాసం

మొదటిపేజీ తరువాయి

లాంటిదన్నారు.. ఇది మనల్ని చరిత్రలోకి తీసుకెళుతుంది. ఇది మన భవిష్యత్తుకు ధైర్యాన్ని ఇస్తుంది. భారతీయులు సాధించలేని సంకల్పం లేదు. సాధించలేని లక్ష్యం లేదని మోడీ పేర్కొన్నారు. నవంబర్ 7 అనేది ఒక చారిత్రాత్మక రోజు అని.. వందేమాతరం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోట్లాది మంది భారతీయుల్లో కొత్త శక్తిని ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక 1950లో భారతదేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన సందర్భంగా ఈ వందేమాతరం గేయాన్ని జాతీయ గేయంగా గుర్తించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం ఈ 2025 సంవత్సరాన్ని 150 ఏళ్ల 'వందే మాతరం'గా పరిగణించింది. ఈ రోజు నుంచి వచ్చే ఏడాది 2026, నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా వందేమాతరం జాతీయ గేయం సంస్మరణోత్సవాలను జరపాలని నిర్ణయించింది.

## వీరు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు?

మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించారు. బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారు. వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు వీటన్నింటికీ బాధ్యులు కారా అని అన్నారు. సమాజ మేలు కోసం, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతే కానీ మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి.. వారి ప్రాణాలను తీయకండి అని ఎక్స్‌లో సజ్జనార్ పోస్టు పెట్టారు.

# జూబ్లీహిల్స్‌లో అధికార దుర్వినియోగం

### - కేంద్ర ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ ఫిర్యాదు

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, నవంబరు 7 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ సహచరులు కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. అధికార పార్టీకి అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని.. ఈ నేపథ్యంలో కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఈ ఉపఎన్నికను నిర్వహించాలని ఈసీని కోరినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులతో బీఆర్ఎస్ ఎంపీలు కె.ఆర్.సురేష్ రెడ్డి, దామోదర్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యవహరిస్తున్న తీరును వారికి వివరించి.. ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకర్లతో ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని.. దాంతో అక్కడ మహిళా అధికారులను నియమించాలని సీఈసీని కోరినట్లు తెలిపారు. అలా కాకుంటే దొంగ ఓట్లు వేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 11వ తేదీన ఈ ఉప ఎన్నిక జరగనుంది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు.. తమ తమ అభ్యర్థులను రంగంలోకి దింపాయి. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం ఆయా పార్టీలు పక్కా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నాయి. ఆ క్రమంలో అధికార పార్టీ హామీల వర్షం కురిపిస్తోంది. ఇక ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీలు.. అధికార పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటూ విమర్శలు గుప్పిస్తున్నాయి. దీంతో ఈ మూడు పార్టీలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నాయి. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఉపఎన్నికల్లో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకోసం మంత్రులు, అగ్రనేతలను ఈ నియోజకవర్గంలోని డివిజన్లకు ఇన్‌ఛార్జ్‌లుగా నియమించి.. గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ అధిష్ఠానం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

## ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

మొదటిపేజీ తరువాయి

నిజం కాదా? అని నిలదీశారు. బకాయిలు చెల్లించకుండా కాలేజీలను మోసం చేస్తోంది నిజం కాదా? అని అన్నారు. శుక్రవారం బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతే... మరి టోకెన్లు ఎందుకు ఇచ్చినట్లు? అని ప్రశ్నించారు. రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ఎందుకు హామీ ఇచ్చారని నిలదీశారు. చట్టసభలో ఇచ్చిన హామీకే విలువ లేకుంటే ఇక అసెంబ్లీకి విలువ ఏముందని అడిగారు. సార్వత్రిక ఎన్నికలకు ముందే తెలంగాణ రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రేవంత్‌రెడ్డే చెప్పారు కదా? అని గుర్తుచేశారు. ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోతే కాలేజీలు ఎలా నడవాలని నిలదీశారు బండి సంజయ్. అధ్యాపకులకు జీతాలివ్వకపోతే విద్యార్థులకు చదవు చెప్పేదెవరు..? అని అడిగారు. కాలేజీ యాజమాన్యాలపై సీఎంకు ఉన్న కోపంతో.. విద్యార్థుల జీవితాలను బలి చేయాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. చట్టం పేరుతో బెదిరింపులకు పాల్పడితే పాలన నడవదనే విషయాన్ని సీఎం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించి చట్టం గురించి మాట్లాడితే మంచిదని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగిస్తారా? ఎత్తి వేస్తారా? ప్రజలకు స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేదాకా.. విద్యార్థులు, అధ్యాపకులు, కాలేజీ యాజమాన్యాల ఆందోళనకు బీజేపీ మద్దతు కొనసాగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

## ఢిల్లీతోపాటు ముంబైలో సాంకేతిక సమస్య

### - పలు విమానాల రాకపోకల్లో తీవ్ర అంతరాయం

### - ప్రయాణికులను అప్రమత్తం చేసిన విమానయానశాఖ

(ఆకాంక్ష న్యూస్)

ముంబై, నవంబరు 7 : సాంకేతిక సమస్య కారణంగా దిల్లీలో వందలాది విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. ఇప్పుడు ముంబయిలోనూ అదే పరిస్థితి ఎదురైంది. ఈ మేరకు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ జారీ చేసింది. దిల్లీలో ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్‌లో సాంకేతిక సమస్య కారణంగా విమాన కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడిందని వెల్లడించింది. విమానాలు ఆలస్యంగా నడిచే అవకాశం ఉందని ప్రయాణికులను అప్రమత్తం చేసింది. అప్‌డేట్ల కోసం సంబంధిత ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించాలని సూచించింది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని తన ప్రకటనలో పేర్కొంది. ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ లో సాంకేతిక సమస్య వల్లే అంతరాయం ఏర్పడిందని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఇప్పటికే వెల్లడించింది. దీన్ని పరిష్కరించేందుకు సాంకేతిక బృందాలు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. దిల్లీ ఎయిర్‌పోర్టు కూడా ఇదే విషయాన్ని వెల్లడిస్తూ సామాజిక మాధ్యమంలో పోస్టు చేసింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టు టెర్మినళ్ల లోపల, బోర్డింగ్ గేట్ల వద్ద భారీ సంఖ్యలో ప్రయాణికులు క్యూలో వేచిచూడాల్సి వస్తోంది. ఈ సమస్యకు సైబర్ దాడి ఏమైనా కారణమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సాంకేతిక సమస్య కారణంగా ముంబయితో పాటు జైపుర్, లఖ్‌నవూ, వారణాసి, ఇతర అంతర్జాతీయ విమానాశ్రయాల్లో కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడుతోంది. దిల్లీ నుంచి ఈ ఎయిర్‌పోర్టులకు వచ్చే విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.

# హైదరాబాద్ అభివృద్ధికి ఆ ఇద్దరే అడ్డంకి

మొదటిపేజీ తరువాయి

జరగలేదు. 2014లో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారు. హైదరాబాద్‌కు యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్‌ను రద్దు చేసింది ఎవరని అన్నారు. ఐటీఐఆర్ కూడా మంజూరు చేసి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది ఉండేదని అన్నారు. వరదలు వచ్చి హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి వరద సాయంగా రూపాయి కూడా తేలేదని అన్నారు. హైదరాబాద్‌లో 44 చెరువులను భారత రాష్ట్ర సమితి నేతలు కబ్జా చేశారు. అంబర్‌పేటలో బతుకమ్మకుంటను ఆ పార్టీ అంబర్‌పేట ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆక్రమించారు. చెరువుల్లోని కబ్జాలను తొలగించి పునరుద్ధరిస్తే.. దానిపై రాజకీయం చేస్తున్నారు. అహ్మదాబాద్‌లో సబర్మతి ప్రక్షాళన చేసుకున్నారు.. యూపీలో నది ప్రక్షాళన చేశారు. అహ్మదాబాద్‌లో కొత్త నగరం కట్టుకున్నారు.. తెలంగాణలో అడ్డుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ వల్లే నగరం అభివృద్ధి చెందింది. ఇప్పుడూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి పనులు జరుగుతాయి. అభివృద్ధి పనుల వల్ల పేదలకు నష్టం జరిగితే ఆదుకుంటాం. ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. ప్రజలను ఓటు అడుగుతున్నా.. మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం అని సీఎం విజ్ఞప్తి చేశారు. భారత రాష్ట్ర సమితి హయాంలో కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్, సచివాలయం, ప్రగతి భవన్ నిర్మించారు. కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని, వాస్తు సరిగా లేదని బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి.. కొత్తది నిర్మించారు. పేద ప్రజలకు ఆ సచివాలయం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా? కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షాలు, మీడియా ప్రతినిధులపై నిఘా పెట్టేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఎవరికీ అనుమతి లేని విలాసవంతమైన భవనాలు మాత్రమే నిర్మించారు. రైతు కోసమని కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లకే కూలింది. పదేళ్లలో మెట్రో రైలును కొత్తగా కిలోమీటరు కూడా పొడిగించలేదు. మంజూరైన పాతబస్తీ మెట్రోను కూడా పక్కకు పెట్టారు. మెట్రో నిర్మించిన ఎల్ అండ్‌టీ నష్టాలకు కూడా భారత రాష్ట్ర సమితే కారణం అని సిఎం అన్నారు. 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు కావస్తోంది. భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉండాలో విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మెట్రో విస్తరణకు రూ.43వేల కోట్లతో ప్రణాళికలు కేంద్రానికి ఇచ్చాం. ఆనాడు హైదరాబాద్ అభివృద్ధి కోసం కొట్లాడిన శశిధర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనే వాళ్లు. నేడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి, కేటీఆర్‌ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. వీరిద్దరూ కలిసి మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటున్నారు. గోదావరి జలాలు 20 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో నిర్మించాలనుకున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. 30 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్ నుంచి శామీర్‌పేట, మేడ్చల్‌కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చి రూ.5వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఉత్తర తెలంగాణ మొత్తం ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లపైనే ఆధారపడి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి.. వాటి అనుమతులకు ప్రయత్నం చేయలేదని అన్నారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చాం. అదనంగా కొత్తగూడెం, రామగుండం ఎయిర్‌పోర్టులకు ప్రయత్నాలు చేస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి 6 నెలలు పార్లమెంట్ ఎన్నికలతో గడిచిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో పనిచేసింది ఏడాదిన్నర మాత్రమే. ఏడాదిన్నరలోనే రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. రూ.లక్ష కోట్ల ఆదాయం వచ్చే ఓఆర్‌ఆర్‌ను కేవలం రూ.7వేల కోట్లకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్ముకుంది. దీపావళి రోజు కూడా ఇళ్లలో డ్రగ్స్‌తో పట్టుబడిన వారిని ఏమనాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ రాదని...రాసిపెట్టుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. బీజేపీ ఓడితే..హిందువులంతా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారని ఒప్పుకుంటారా.. బండి సంజయ్ దీనిని రెఫరెండంగా భావిస్తారా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలవాలని కిషన్ రెడ్డికే లేదన్నారు. బీఆర్ఎస్ ను ఓడించండి..బీజేపీ డిపాజిట్ గల్లంతు చేయాలని పిలుపునిచ్చారు రేవంత్. ఏ ఎన్నికనైనా తాను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటానన్నారు రేవంత్.. పార్టీ అభ్యర్థి ఉన్న చోట తాను పోటీలో ఉన్నట్లే ఫీలవుతా... కేసీఆర్ లా ఫామ్ హౌస్ లో పడుకోవాలా? అని ప్రశ్నించారు. ప్రతీ ఎన్నిక తమ ప్రభుత్వ పనితీరుకు పరీక్షేనన్నారు. అండగా ఉంటే పదేళ్లలో అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానన్నారు. సర్వేల గురించి తాను మాట్లాడనన్నారు రేవంత్..డబ్బులిచ్చి సర్వేలు చేయించుకుంటున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డి..కేసీఆర్,కేటీఆర్ లకు లొంగిపోయారని విమర్శించారు. హైదరాబాద్ లో చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయంటే..అవి కాంగ్రెస్ తెచ్చినవేనన్నారు. హైదరాబాద్ ప్రజలు 2004 నుంచి 2014, 2014 నుంచి 2024 వరకు జరిగిన అభివృద్ధిని పోల్చి చూడాలన్నారు. కేసీఆర్ హైదరాబాద్ కు తెచ్చిన గొప్ప వరాలు..గంజాయి..డ్రగ్స్ అని విమర్శించారు. కేటీఆర్ హైదరాబాద్ ను డ్రగ్స్ కు అడ్డాగా మార్చారని ధ్వజమెత్తారు. బీజేపీ,బీఆర్ఎస్ కలిసి హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. భవిష్యత్ కోసం జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

మొదటిపేజీ తరువాయి

కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు. మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం గతంలో ఉన్న బకాయిలపై చర్చిస్తామని అన్నారు. అయితే బందులతో విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దన్నారు. ఇలా చేయడం విద్యార్థులపై ప్రభావం చూపదా అని అన్నారు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా అమాయకంగా వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మీరే నడపండని సీఎం అన్నారు.

# సిఎం రేవంత్‌వి బ్లాక్ మెయిల్ రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి

కోరారు. కంటోన్మెంట్‌లో ఆరు వేల డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో గెలిచారన్నారు. రెండేళ్ళుగా అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి.. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాల హామీలు అంటూ వ్యాఖ్యలు చేశారు. సినీ యాక్టర్స్‌ను జైల్లో పెట్టిన రేవంత్.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. 2023లో పీజేఆర్ కొడుకుకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కాంగ్రెస్ అరాచకం, మంత్రి పదవి ఇవ్వకపోవటంతోనే పీజేఆర్ చనిపోయారంటూ సంచలన కామెంట్స్ చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు దశ దిశ ఏర్పడుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. నాలుగు కోట్ల ప్రజలు కాదు.. నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. గ్యారంటీలు ఎగ్గొట్టిన అరాచక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. మూడేళ్ళ పాటు నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. వికాసానికి.. విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రేవంత్ అంటేనే బ్లాక్ మెయిలర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి పారిశ్రామికవేత్తలను బెదిరించిన చరిత్ర రేవంత్ ది అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అడుగుతోన్న కళాశాలను రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను కేసీఆర్ కొనసాగించారని గుర్తుచేశారు. హైడ్రా విషయంలో డిప్యూటీ సీఎం భట్టి, సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారంటూ హరీష్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు మర్రి జనార్ధన్ రెడ్డి, రవీందర్ రావు ఇంటిపై దాడులను మాజీ మంత్రి ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తోందన్నారు. కాంగ్రెస్ అరాచకాలపై 20 ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హోంమంత్రిగా, విద్యామంత్రిగా, మున్సిపల్ మంత్రిగా.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఎ÷-లాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిపై రోజుకో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తరాలు రాస్తున్నారని.. సొంత ప్రభుత్వంపై ముఖ్యమంత్రికి పట్టు లేదంటూ విమర్శలు గుప్పించారు. రేవంత్ హయాంలో క్రైం రేటు పెరిగిందన్నారు. కమిషన్ల కోసం కమాండ్ కంట్రోలు సెంటర్‌లో సీఎం సమీక్షలు చేస్తున్నారని మాజీమంత్రి ఆరోపించారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు గెలిచినా తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. నవీన్ యాదవ్ తమ్ముడు వెంకట్ యాదవ్‌కు మూడు ఓట్లు ఉన్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని ఆరోపించారు. ప్రధాని చెప్పిన ఆర్‌ఆర్ టాక్స్‌పై ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీసీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎప్పుడు వచ్చింది? ముస్లింలు ఎప్పుడు నుంచి ఉన్నారు అని నిలదీశారు. కాంగ్రెస్ లేకుంటే.. ముస్లింలు లేరన్న రేవంత్ రెడ్డి కామెంట్స్ అన్యాయమన్నారు. ముస్లింలను రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు.

# సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమిపూజ



మంథని. నవంబర్ 7(ఆకాంక్ష) : మంథని మండలం పుట్టపాక గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం భూమిపూజ జరిగింది. ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో రూ.5 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుదుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, మండల అధ్యక్షుడు రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్ మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మంథని మండలం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ.2 కోట్ల నిధులు మంజూరైనట్లు, వాటితో గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గురు-శిష్యుల మమకారానికి ప్రతీకగా అమెరికా నుంచి పూర్వ విద్యార్థి కానుక

## - ఎంపీపీఎస్ పోత్కపల్లి బాలికల పాఠశాలకు టీవీ బహుమతి



ఓదెల. 7 నవంబర్ (ఆకాంక్ష): గురు-శిష్య సంబంధం ఎంత పవిత్రమో మరో సారి నిరూపితమైంది. ఎంపీపీఎస్ పోత్కపల్లి బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న యేబూషి సతీష్ కుమార్ పట్ల గౌరవ భావంతో ఆయన పూర్వ విద్యార్థి, ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన విద్యార్థి, తన గురువు పట్ల గల మమకారం మరియు పాఠశాల పట్ల ఉన్న అభిమానం వ్యక్తం చేస్తూ టెలివిజన్ సెట్‌ను బహుమతిగా పంపించారు. ఈ టెలివిజన్ సెట్‌ను గురువారం మండల విద్యాధికారి రమేష్ చేతుల మీదుగా పాఠశాల తరఫున స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమేష్ మాట్లాడుతూ %-% "గురు, శిష్యుల మధ్య ఇలాంటి అనుబంధం విద్యా విలువలను మరింత బలోపేతం చేస్తుంది. ఇది ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ, "విద్యార్థులు ఎదిగి ఉన్నత స్థానంలో నిలిచినా తమ పాఠశాలను, ఉపాధ్యాయులను గుర్తు చేసుకోవడం గర్వకారణం. ఈ బహుమతి గురు-శిష్య బంధానికి నిదర్శనం అని అన్నారు. గురువు శ్రద్ధతో బోధిస్తే, శిష్యుడు కృతజ్ఞతతో గుర్తుచుకుంటాడు. ఈ అనుబంధం సమాజానికి ఆదర్శం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించిన ఆ పూర్వ విద్యార్థికి పాఠశాల కుటుంబం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

# నవంబర్ 8న మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా నిలిపివేత

## - ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్

రామగుండం, నవంబర్-07(ఆకాంక్ష) : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, అంతర్గాం మండలంలోని 4 ఆవాసాలలో త్రాగునీటి సరఫరా నవంబర్ 8న నిలిపివేయడం జరుగుతుందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్గంలోని ముర్ముర వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద సంపు పైప్ లైన్ నిర్వహణ పనులు నిమిత్తం నవంబర్ 8న త్రాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నామని, దీనివల్ల రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, అంతర్గాం మండలంలో కొంత భాగానికి త్రాగునీటి సరఫరా ఆగిపోతుందని, ప్రజలు దీనిని గమనించాలని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కూల్చివేతలు చేసిన అధికారులపై చర్యలు తీసుకొని ఎమ్మెల్యే నిజాయితీని నిరూపించుకోండి

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీరటి శ్రీనివాస్ డిమాండ్



గోదావరిఖని. నవంబర్ 7(ఆకాంక్ష) : రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నిన్న చోటుచేసుకున్న మైసమ్మ తల్లి గుడుల కూల్చివేత ఘటనపై రాజకీయ వాతావరణం తీవ్రంగా మారింది. అధికారులు ఎమ్మెల్యేకి తెలియకుండా కూల్చివేతలు చేపట్టారని అనడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీరటి శ్రీనివాస్ ఆరోపించారు. ఈ ఘటనను అధికారుల అతి ఉత్సాహం, నిర్లక్ష్య ధోరణిగా పేర్కొనడం పై ఆయన మండిపడ్డారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న మైసమ్మ గుడులను ఎమ్మెల్యే కు సమాచారం ఇవ్వకుండా కూల్చడం దారుణం. ఇది ప్రజల మనోభావాలకు దెబ్బతీసే చర్య అని ఎమ్మెల్యే కు తెలియకుండా ఇటువంటి చర్యలు తీసుకునే అధికారులు ఎవరు? ప్రజాప్రతినిధికి సమాచారం ఇవ్వకుండా దేవాలయాలపై దాడి చేయడం ఏ విధమైన పరిపాలన?" అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే నిజాయితీ గల వ్యక్తి అయితే వెంటనే స్పందించాలని హిందూ ధర్మం కోసం పోరాడుతున్న ప్రజలకు మీరు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కూల్చివేతలలో పాల్గొన్న అధికారులను తక్షణమే సస్పెండ్ చేయడమే కాకుండా, వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు అందరికీ సమానం కానీ తీర్పు పేరుతో ప్రజల భక్తిని తొక్కేయడం అంగీకారంలేని విషయం. మీరు నిజాయితీగల వ్యక్తి అయితే హిందూ సమాజం ఎదుట మీ స్థానం నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పుపై ఎమ్మెల్యేకి ఉన్న అధిక ప్రేమ ఎందుకో ప్రజలకు చెప్పాలని అన్నారు. నాకు సమాచారం లేదు' అనడం అంటే ఇక్కడ ఎమ్మెల్యే ఉన్నట్లా? లేనట్లా? అని ఆయన ప్రశ్నించారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోకుండా అధికారులు చేసే ఇలాంటి చర్యలు మతపరమైన ఉద్రిక్తతలకు దారి తీస్తాయని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు ఇలాంటి ఘటనలపై జాగ్రత్తగా వ్యవహరించాలని, భక్తి కేంద్రాలను కూల్చివేసి ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయకూడదని సూచించారు. హిందూ దేవాలయాల పట్ల గౌరవం చూపాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సంఘటన నేపథ్యంలో రామగుండం పరిసర ప్రాంతాల్లో భక్తుల్లో ఆగ్రహం నెలకొంది. మైసమ్మ తల్లి గుడుల కూల్చివేతను ఖండిస్తూ స్థానికులు పెద్ద సంఖ్యలో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నేతలు కూడా ఈ ఘటనపై విభిన్నంగా స్పందిస్తూ, అధికారుల వైఖరిపై విమర్శలు గుప్పిస్తున్నారు. భక్తి భావనకు భంగం కలిగించే ఇలాంటి చర్యలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజా వ్యతిరేకత తీవ్రరూపం దాల్చుతుందని నీరటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# సామూహిక వందేమాతరం గీతాలాపన

## - పాల్గొన్న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..



పెద్దపల్లి, నవంబర్-07 (ఆకాంక్ష) : సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణేన్ని విడుదల చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ హాకీ అసోసియేషన్ శతాబ్ది వేడుకలు





గోదావరిఖని. నవంబర్ 7(ఆకాంక్ష) : భారత జాతీయ హాకీ అసోసియేషన్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది (సెంటినరీ) వేడుకలను శుక్రవారం దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామగిరి మండలం సెంటినరీ కాలనీ రాణి రుద్రమాదేవి క్రీడా మైదానంలో హాకీ మ్యాచ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, ఐఎన్‌టియూసీ సెంట్రల్ సెక్రటరీ ఏ.రామారావు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత జాతీయ క్రీడ హాకీ అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడని, ఒలింపిక్స్‌లో భారతదేశానికి తొలి బంగారు పతకాలు అందించిన క్రీడ హాకీయన్నారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశంలోని ప్రతి గ్రామానికి హాకీ క్రీడను పరిచయం చేసిన భారత హాకీ అసోసియేషన్, గత శతాబ్ద కాలంలో అట్టడుగున ఉన్న క్రీడాకారులకు చేయూతనందించి, దేశానికి అత్యుత్తమ హాకీ క్రీడాకారులను అందించడం గర్వకారణమన్నారు. గత వందేళ్ల స్ఫూర్తిదాయక సేవలను స్మరించుకుంటూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో పెద్దపల్లి హాకీ అసోసియేషన్ భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ముకేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ సలీం, సభ్యులు కె.ఎల్.ఎన్. ప్రసాద్, సదానందం, నరసింహారెడ్డి, శేషగిరి, నాగరాజు, ఆరిఫ్, చంద్రపాల్, రంజిత్, రాజ్ నిఖిల్, అద్దూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# వందేమాతరం గీతానికి 150 ఏళ్లు

## - ఆర్జీ.1 జియం కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం

గోదావరిఖని. నవంబర్ 7(ఆకాంక్ష) : వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆర్జీ.1 జియం కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వేడుకలో అధికారులు, ఉద్యోగులు సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యస్ ఓ టు జియం చంద్రశేఖర్ పాల్గొని వందేమాతరం గీతం స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. దీన్ని రచించిన బంకించంద్ర చటర్జీ సాహిత్య లోకంలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిజియం నాగేశ్వరరావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, ఎ.ఐ.టి.యుసి ఇంచార్జ్ రమేష్, డి.వైపియం వేణు, అధికారులు భీమా, మోహన్ రావు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత గాలికుంటు నివారణ టీకా కార్యక్రమం

పాపన్నపేట. నవంబర్ 7(ఆకాంక్ష) : పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మనోహరాబాద్ మండలం వెంకటాపూర్ అగ్రహారం గ్రామంలో ఉచిత గాలికుంటు నివారణ టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పశువులకు ఉచితంగా టీకాలు వేసి గాలికుంటు వ్యాధి నుండి రక్షణ కల్పించారు. ఈ సందర్భంగా పశు వైద్యులు ఎల్ఎస్ఎ రాజిరెడ్డి మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య పరిరక్షణ రైతుల ఆర్థికాభివృద్ధికి కీలకమని, ప్రతి పశువుకు సమయానుకూలంగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువుల వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విపి మల్లేష్, ఓఎస్ చిరంజీవి, గోపాలమిత్రులు రామస్వామి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన పశుసంవర్ధక శాఖ సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

# అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్య

## - రెండు ట్రాక్టర్లు సీజ్, ఇద్దరు రిమాండ్

రాజన్న సిరిసిల్ల. నవంబర్ 7(ఆకాంక్ష) : జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామ శివారులోని ముసుకుపల్లి వాగు వద్ద గురువారం రాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన రెండు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మీడియాకు వివరాలు తెలియజేస్తూ... వల్లంపట్ల శివారులోని ముసుకుపల్లి వాగు నుండి అనుమతి లేకుండా ఇసుక తవ్వకం జరుపుతున్నట్లు సమాచారం అందడంతో మేము సంఘటనా స్థలానికి చేరుకున్నాం. అక్కడ రెండు ట్రాక్టర్లు ఇసుకను లోడ్ చేసుకొని రవాణా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు గుర్తించాం. వాటిని సీజ్ చేసి, డ్రైవర్లు మరియు యజమానులను అదుపులోకి తీసుకున్నాం అని తెలిపారు. సీజ్ చేసిన ట్రాక్టర్ల యజమానులు కొండిపప్పుల రాజు, కొండికప్పుల ప్రవీణ్‌లపై కేసు నమోదు చేసి శుక్రవారం వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై అశోక్ వివరించారు. అక్రమ ఇసుక రవాణా చేయడం చట్టవిరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇసుక రవాణా క్రమబద్ధీకరణ కోసం పోలీసులు, రెవెన్యూ అధికారులు పర్యవేక్షణను మరింత బలోపేతం చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల నుంచి కూడా విజ్ఞప్తి వస్తోందని, సమాచారం అందించిన వెంటనే చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఇసుక రవాణా నియంత్రణలో భాగంగా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

# పాపన్నపేటలో వందేమాతర గేయం ఘనంగా ఆలాపన

## దేశభక్తి స్ఫూర్తిని నింపిన బీజేపీ నాయకులు



పాపన్నపేట,నవంబర్ 7 (ఆకాంక్ష): వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తైన ఈ సువర్ణ సందర్భంలో దేశవ్యాప్తంగా దేశభక్తి జ్వాలలను రగిలించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుకు విస్తృత స్పందన లభించింది. ఈ క్రమంలో రామాయంపేట జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో వందేమాతర గేయం ఘనంగా ఆలాపన జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నాయకులు, కార్యకర్తలు సమకూరి పూర్తి నిడివి గల వందేమాతర గేయాన్ని సమూహంగా ఆలపించారు. ఈ సందర్భంగా దేశ సమగ్రత, ఐకమత్యాన్ని ప్రతిబింబిస్తూ దేశభక్తి నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బి.కొండ రాములు మాట్లాడుతూ వందేమాతర గేయం భారతీయ సంస్కృతి, త్యాగం, తల్లి భూమిపై ప్రేమను ప్రతిబింబించే గేయమని, దీని ప్రాముఖ్యత తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన వందేమాతర గేయంలోని అర్థాన్ని, తాత్పర్యాన్ని విపులంగా వివరించారు. తదనంతరం మండల అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి మాట్లాడుతూ, "ప్రధాని నరేంద్ర మోడీ దేశ ఐకమత్యం, జాతి గౌరవం కోసం ఎల్లప్పుడూ కొత్త కార్యక్రమాలు చేపడుతున్నారు. వాటిలో భాగంగానే ఈరోజు దేశవ్యాప్తంగా వందేమాతర గేయం ఆలాపనకు పిలుపునిచ్చారు" అని అన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చటర్జీ గారు రచించిన వందేమాతర గేయం భారత మాతను దుర్గాదేవిగా శక్తి రూపినిగా వర్ణిస్తూ దేశానికి ధైర్యం, స్ఫూర్తి నింపిందని పేర్కొన్నారు. "అప్పటి కాంగ్రెస్ నాయకులు సెక్యులర్ వాదం పేరుతో ఈ గేయాన్ని జాతీయ గీతంగా గుర్తించకపోయినా ప్రజల హృదయాల్లో వందేమాతర స్థానం ఎప్పటికీ చెరగదు. ప్రధాని మోడీ గారి నేతృత్వంలో ఈ గేయం మళ్లీ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు, కార్యదర్శులు వెంకట్, సాయిబాబా, దుర్గయ్య, ఓబీసీ అధ్యక్షుడు వడ్ల భాగేష్, యువ మోర్చా నాయకుడు జగదీశ్, మైనార్టీ మోర్చా నాయకుడు గౌస్, మండల కమిటీ నాయకులు సంతోష్ బాబు, రాజు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరితంగా సాగింది.

# మోడీ నియంతృత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

## అమరవీరుల ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి - జూపాక శ్రీనివాస్





గోదావరిఖని. 7 నవంబర్ (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గోదావరిఖని ఎన్టీపీసీ పార్టీ కార్యాలయంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ ఘనంగా జరిగింది. గుమ్మడి వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభ ప్రారంభానికి ముందు భారత విప్లవోద్యమంలో ప్రాణత్యాగం చేసిన వీరులకు జోహార్లు అర్పించి, రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ 100 ఏళ్ల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో 58 ఏళ్ల భారత విప్లవోద్యమం ప్రజల కోసం, ప్రజాతంత్ర సోషలిస్టు వ్యవస్థ కోసం సాగిన మహత్తర పోరాటం. ఆ పోరాటంలో వందలాది విప్లవ వీరులు తమ ప్రాణాలను అర్పించారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. నవంబర్ 1 నుండి 7 వరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అమరవీరుల ఆశయ సాధన వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కులతత్వ, మతతత్వ రాజకీయాలతో ప్రజలను విభజిస్తూ దేశాన్ని దారి తప్పిస్తోందని ఆయన విమర్శించారు. "పేదలపై, దళితులపై, మైనార్టీలపై దాడులు జరుగుతుండగా, వారి హక్కుల కోసం పోరాడే విప్లవ నాయకులను 'ఎన్‌కౌంటర్' పేరుతో చంపేస్తున్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో అడవుల్లో ఉన్న సహజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారు. ఆదివాసుల హక్కులను అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. పోడు భూములు సాగు చేస్తున్న రైతులకు ఇప్పటికీ పట్టాలు ఇవ్వడం లేదు. అడవిని కాపాడే గిరిజనులపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎలాంటి పరిహారం అందించలేకపోతోంది. మోడీ పాలన కులమత దేవుడు పేరుతో ప్రజలను విభజిస్తోంది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయక కాలయాపన చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తోందని అన్నారు. ప్రజా హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని, అమరవీరుల ఆశయాలు ప్రతి మనిషిలో వెలుగులు నింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న, గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు, ఈసంపల్లి రాజేందర్, గూడూరి వైకుంఠం, కోడిపుంజుల లక్ష్మీ, తూళ్ళ శంకర్, కలువల రాయమల్లు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు

## - 1టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి హెచ్చరిక



గోదావరిఖని,నవంబర్ 07(ఆకాంక్ష) : గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో రౌడీషీటర్లకు సీఐ ఇంద్రసేన రెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు తమ పద్ధతులు మార్చుకొని సన్మార్గంలో నడవాలని సూచించారు. ప్రజాశాంతికి విఘాతం కలిగించే ఏ వ్యక్తినీ పోలీస్ శాఖ సహించదని స్పష్టం చేశారు. నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా, గొడవలకు, దాడులకు, బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కౌన్సెలింగ్‌లో రౌడీషీటర్ల ప్రస్తుత జీవనశైలిని పరిశీలించి, సత్ప్రవర్తన కనబరుస్తున్న వారిపై రౌడీషీట్లు తొలగించేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని సీఐ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించే వారిపై గట్టి నిఘా కొనసాగిస్తామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై పీడీ యాక్ట్ ప్రయోగించడానికి వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ భూమేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్తి కోసం తండ్రిపై కూతురు భర్తతో కలిసి హత్యాయత్నం



వికారాబాద్. నవంబర్ 7(ఆకాంక్ష) : ఆస్తి కోసం మనుషులు ఎంత దారుణానికి దిగుతారో చూపించే ఘటన యాలాల మండలం బెన్నూర్ గ్రామంలో చోటుచేసుకుంది. తండ్రి వద్ద ఉన్న ఆస్తి తమకే ఇవ్వాలంటూ కూతురు, అల్లుడు ఒత్తిడి చేయగా,నిరాకరించడంతో చివరకు తండ్రిపై పెట్రోల్ పోసి నిప్పంటించే దారుణానికి పాల్పడ్డారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. బెన్నూర్ గ్రామానికి చెందిన కమ్మరి కృష్ణకు భార్యతో పాటు కూతురు, కుమారుడు ఉన్నారు. కూతురు అనితను కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా చిత్తాపూర్‌కు చెందిన అర్జున్ పవార్‌కు వివాహం చేశారు. కృష్ణ వద్ద రెండు ఎకరాల భూమితో పాటు ఇల్లు ఉంది. ఈ ఆస్తిని తమ పేర్లకు మార్చాలని కూతురు, అల్లుడు కృష్ణ వరుసగా ఒత్తిడి చేస్తూ వచ్చారు. అయితే కృష్ణ ఈ డిమాండ్‌ను ఖండించి, ఆస్తి తన కుమారుడికి ఇవ్వాలని స్పష్టంచేశారు. దీంతో కూతురు, అల్లుడు ఆగ్రహంతో పగ పెంచుకున్నారు. ఆ పగ తీర్చుకునేందుకు అంధకారాన్ని ఆసరాగా చేసుకుని కృష్ణ ఇంట్లోకి ప్రవేశించారు. కూతురు అనిత, భర్త అర్జున్ ఇద్దరూ కలిసి కృష్ణపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. క్షణాల్లో మంటలు చెలరేగగా కృష్ణ తీవ్రంగా దగ్ధమయ్యాడు. అతని అరుపులు విని కుటుంబ సభ్యులు, స్థానికులు పరుగున వెళ్లి మంటలను ఆర్పి తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని గుర్తించి వెంటనే హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న యాలాల పోలీసు ఎస్ఐ విఠల్ రెడ్డి, సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. మంటలతో కరిగిపోయిన వస్తువులను సీజ్ చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బాధితుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూతురు అనిత, అల్లుడు అర్జున్ పవార్‌లపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామంలో జరిగిన ఈ దారుణం స్థానికులను షాక్‌కు గురి చేసింది. కన్నతండ్రిపై కూతురే ఇంత ఘోరానికి పాల్పడటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# భార్యకు పెళ్లి చేసి భర్త ఆత్మహత్య

## - ముగ్గురు చిన్నారులు అనాథలుగా మారిన విషాద ఘటన





ఖమ్మం. నవంబర్ 7(ఆకాంక్ష) : ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో సినిమా కథను తలపించేలా విషాదకరమైన ఘటన చోటుచేసుకుంది. భార్యకు ఆమె ప్రియుడితో దగ్గరుండి వివాహం జరిపించిన భర్త, ఆపై మనస్తాపంతో ఆత్మహత్య చేసుకోవడం స్థానికులను తీవ్ర విషాదంలో ముంచేసింది. వివరాల్లోకి వెళితే... సత్తుపల్లి పట్టణానికి చెందిన షేక్ గౌస్ (28)లు ఎనిమిది సంవత్సరాల క్రితం ఓ యువతిని వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ పోషణ కోసం గౌస్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ, ఇటీవల సత్తుపల్లి మండలంలోని సత్యంపేట గ్రామానికి వలస వెళ్లి అక్కడ పోడు భూములు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గౌస్ భార్య అదే గ్రామానికి చెందిన ఓ యువకుడితో ప్రేమలో పడింది. విషయం బయటపడిన తరువాత గౌస్ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. అయినా కుటుంబంలో కలహాలు పెరగకూడదనే ఉద్దేశ్యంతో ఆ ఇద్దరినీ ఒప్పించి,వారిద్దరి వివాహం జరిపించాడు. ఈ ఘటన సాక్షాత్ సినిమా కథలను గుర్తు చేసేట్టుగా మారింది. అయితే ఈ అసాధారణ సంఘటన అనంతరం గౌస్ మానసికంగా తీవ్రంగా దెబ్బతిన్నాడు. ఉదయం వీడియో కాల్ ద్వారా తన స్నేహితులకు ఈ విషయాన్ని తెలియజేసిన అతడు, ఆ వెంటనే తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సత్తుపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. తల్లి మరో పెళ్లి చేసుకోవడం, తండ్రి ఆత్మహత్య చేసుకోవడంతో ముగ్గురు చిన్నారులు అనాథలుగా మిగిలారు. ఈ ఘటనపై స్థానికులు కన్నీరుమున్నీరుగా స్పందిస్తున్నారు. "భార్య ప్రేమ వ్యవహారాన్ని సమాజం ముందుంచి పెళ్లి జరిపించడమే గౌస్ చివరి నిర్ణయం అవుతుందని ఎవరూ ఊహించలేదు" అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ట్రాన్స్‌కో అసిస్టెంట్ సెక్రటరీగా విశ్వనాథ్ దుర్గం నియామకం



పెద్దపల్లి,నవంబర్ 7 (ఆకాంక్ష): తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల హక్కుల కోసం పోరాటం చేస్తూ, కార్మికుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడు విశ్వనాథ్ దుర్గం మరో కీలక బాధ్యతను స్వీకరించారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ట్రాన్స్‌కో కంపెనీ బాడీకి నూతన అసిస్టెంట్ సెక్రటరీగా ఆయనను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు వి. వెంకటేశ్వర్లు, కార్యదర్శి జి. సాయిబాబా శుక్రవారం అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ నియామకంతో విశ్వనాథ్ దుర్గం రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కార్మికుల మధ్య ఆనందాన్ని నింపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియామక ప్రక్రియలో సహకరించిన ట్రాన్స్‌కో యూనియన్ అధ్యక్షుడు ఎం. తులసీరామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సి. నాగరాజు, అనుబంధ కార్యదర్శి కె. రామచంద్రం, సెక్రటరీ ఎన్. బాలకృష్ణలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ దుర్గం మాట్లాడుతూ...నాపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తాను. యూనియన్ బలోపేతం, ఉద్యోగుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తాను. ముఖ్యంగా ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, ఏపీఎస్ఈబీ రూల్స్ అమలు, కన్వర్షన్ అంశాలపై పోరాటం కొనసాగిస్తానని పేర్కొన్నారు. యూనియన్ నూతన అసిస్టెంట్ సెక్రటరీగా ఆయన నియామకాన్ని సహచరులు, కార్మిక సంఘం నాయకులు, సహోద్యోగులు హర్షాతిరేకాలతో స్వాగతించారు. విశ్వనాథ్ దుర్గం సేవా తపనతో, విద్యుత్ ఉద్యోగుల అభ్యున్నతికి కృషి చేస్తారనే నమ్మకం వ్యక్తమవుతోంది.


# శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్కులు పెన్నులు పంపిణీ



పెద్దపల్లిటౌన్. నవంబర్ 7(ఆకాంక్ష): శివశక్తి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పెద్దపెల్లి టౌన్ లో గల ప్రైమరీ స్కూల్ నందు పేద 60 కు పైగా విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగిందని శివశక్తి ఫౌండేషన్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగా శివశక్తి ఫౌండేషన్ వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల యొక్క ఉన్నత చదువులకై మా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం హెచ్ఎం శ్రీలత, అరుణ, నాగజ్యోతి, సుస్మిత శివశక్తి ఫౌండేషన్ వారు రమేష్, భుజేందర్, రజిత, రాజేంద్రప్రసాద్, శైలజ పాల్గొన్నారు.

# రాముని పేరుతో రామగుండంలో రాక్షసుల పాలన

## - గ్రామదేవతల గుళ్ల కూల్చివేతపై బీజేపీ ఆగ్రహం



గోదావరిఖని.నవంబర్ 07(ఆకాంక్ష) : రామగుండం నగరంలో ఇటీవల జరిగిన గ్రామదేవతల గుళ్ల కూల్చివేత ఘటనపై రాజకీయ వాతావరణం వేడెక్కింది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలు, రోడ్లపై ఉన్న దాదాపు 50కి పైగా మైసమ్మ గుళ్లను అర్ధరాత్రి దొంగతనంగా కూలగొట్టడం అత్యంత హేయమైన, నిందనీయమైన చర్య అని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించింది.రామగుండం బీజేపీ నాయకులు సోమరపు లావణ్య, అరుణ్ కుమార్ సంయుక్తంగా మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ... రాముని పేరుతో ఉన్న రామగుండంలో రాక్షసుల పాలన కొనసాగుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు.హిందువులు విశ్వాసంతో పూజించే గ్రామదేవతల గుళ్లను రాత్రివేళలో దొంగతనంగా కూలగొట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థపై మచ్చ అని వ్యాఖ్యానించారు. ఇలాంటి చర్యలు భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని, వెంటనే కూలగొట్టిన గుళ్లను పునర్నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హిందువులపై, హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాలను అవమానపరుస్తూ ప్రభుత్వ అధికారులు ఇలా వ్యవహరించడం తగదని విమర్శించారు.ఈ ఘటన వెనుక ఉన్న కుట్రదారులను తక్షణమే గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ నేతలు బలంగా డిమాండ్ చేశారు.ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసిన ఈ చర్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, చేసిన తప్పును అంగీకరించి, ప్రజలకు క్షమాపణ చెప్పి, కూలగొట్టిన గుళ్లను తిరిగి నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని వారు గుర్తు చేశారు. హిందూ దేవాలయాల రక్షణ కేవలం భక్తుల బాధ్యత మాత్రమే కాదు, ప్రజాస్వామ్య ప్రభుత్వ ధర్మమని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం, నవంబర్ 07(ఆకాంక్ష) : డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండంలోని జంగాలపల్లి లో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పెండింగ్ పనులను జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జంగాలపల్లి గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఉన్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పెండింగ్ ఉన్న విద్యుత్ సరఫరా కనెక్షన్ పనులు, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణ పనులు , అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఈఈ ఆర్%డ%బీ భావ్ సింగ్,ఈఈ మున్సిపల్ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే



గోదావరిఖని. నవంబర్ 7(ఆకాంక్ష) : ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ రామగుండం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీ మేడం గారిని రామగుండం మున్సిపల్ ఆఫీసులో గుర్రం శ్రీనివాస్ గౌడ్ కలిసి సర్వేకు సంబంధించిన టువంటి కరపత్రాలను అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా గుర్రం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలలో రామగుండం ఉందని పట్టణాలు గ్రామాలలో ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వే చేసినట్లు తెలిపారు. ప్రజల ఉపాధి స్థితిగతులపై నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా రామగుండం పట్టణంలో సర్వే ప్రారంభించామని గణంకశాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలుత సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ప్రత్యేక ట్యాబ్ ద్వారా 12 కుటుంబాలను ఎంపిక చేస్తామన్నారు. ఇందులో కుటుంబ యజమాని పేరు సభ్యుల వివరాలు విద్యార్హతలు వృత్తివిద్య కోర్సులు స్వయం ఉపాధి తదితర అంశాలు నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ రామగుండం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ మరియు మున్సిపల్ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ గారు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్రావు గారు మున్సిపల్ వార్డు ఆఫీసర్ సంతోష్ కుమార్ .బిల్ కలెక్టర్ ఉమా రాణి మెప్మా సెక్షన్ అర్పి భాగ్యలక్ష్మి మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలి

## - నవంబర్ 10 వరకు శిథిలావస్థలో ఉన్న భవనాల వివరాలు అందించాలి

## - ప్రతిరోజు గంట నుంచి రెండు గంటల సమయం విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపు పై దృష్టి

## - విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, నవంబర్-07(ఆకాంక్ష) : ప్రతి మండలంలోని మండల విద్యాశాఖ అధికారి తన పరిధిలోని పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... విద్యాశాఖ సంబంధించి జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాల పురోగతి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయకపోవడం వల్ల పెద్దపల్లి జిల్లా వెనుకబడి ఉందని కలెక్టర్ తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు రెగ్యులర్ గా పాఠశాలలను ఫీల్డ్ విజిట్ చేస్తూ సదరు వివరాలు ఆన్ లైన్ లో నవోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి, ధర్మారం, పాలకుర్తి మండలాల ఎం.ఈ.ఓ లు మినహాయించి ఎవరు వారి మండల పరిధిలో 100% పాఠశాల తనిఖీలు చేపట్టలేదని కలెక్టర్ తెలిపారు.

ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వారి పరిధిలో ఉన్న పాఠశాలలను రెగ్యులర్ తనిఖీ చేస్తూ మెరుగైన విద్యాబోధన అందాల చూడాలని అన్నారు. పాఠశాలల తనీఖీ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తరగతి గదిలో ప్రతి రోజు గంట నుంచి రెండు గంటల వరకు పిల్లల రీడింగ్ స్కిల్స్, గ్రహణ శక్తి పెంచే విధంగా కార్యాచరణ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల పరిధిలో శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల వివరాలు నవంబర్ 10 వరకు అందించాలని , ప్రభుత్వ పాఠశాలలో పాత సామాగ్రి, బీరువాలు, కుర్చీలు ,ఫ్యాన్లు విరిగిపోయిన బెంచీలు, స్క్రాప్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పాఠశాలల సమీపంలో పిచ్చి మొక్కలు, కంప చెట్లు ఎక్కడైనా ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి తో సమన్వయం చేసుకుంటూ తొలగించాలని అన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్, ఇంటర్నెట్ కనెక్షన్ అందించేందుకు చర్యలు చేపట్టామని దీనికి పాఠశాల సిబ్బంది సహకారం అందించాలని అన్నారు. యూ.ఐ.డి.సి లో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి సంపూర్ణ సమాచారం ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం భోజనం సంబంధించి వంట చేసేవారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించడంలో నాణ్యత పాటించాలని, 5 శాతం ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఇన్స్పెక్టర్ ల ద్వారా ఆకస్మికంగా తనకి నిర్వహించి నాణ్యతను చెక్ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, ప్రతి నెల 10వ తారీఖు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎఫ్.ఆర్.ఎస్ అటెండెన్స్ పక్కాగా నమోదు చేయాలని, ఉపాధ్యాయుల 95%, స్టూడెంట్ 85% హజరు తప్పకుండా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయుల సెలవులు ఆన్ లైన్ లో నమోదు అయ్యేలా హెడ్ మాస్టర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మండల విద్యాధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం



ఓదెల, నవంబర్ 07 (ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని జొన్నల మల్యాల గ్రామంలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం ఈరోజు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలతో పాటు ఓదెల మండల పరిసర ప్రాంతాల నివాసితులు కూడా పెద్ద ఎత్తున హాజరై తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ శిబిరాన్ని ఆలయ ఫౌండేషన్ కాల్వ శ్రీరాంపూర్ మండల ఇన్ఛార్జి కళ్ళపల్లి సాగర్, ఉప్పుల శ్రీనివాస్, ఉప్పల దేవేందర్, అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్, కొంకటి లచ్చన్న, రాంబాబు, హాస్పిటల్ ఇన్ఛార్జ్ పరికిపండ్ల రామ్ తదితరులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.శిబిర నిర్వహణలో సేవలందించిన వాలంటీర్లలో ఈర్ల నేతాజీ, బెజ్జాల లోకేష్, సిరికొండ నిశాంత్, తెగుట్ల విష్ణువర్ధన్, జిలకర రాకేష్, పెంద్రు రాజు, పొన్నం అంజయ్య, రాజేష్, మామిడి శ్రీను, మధుకర్, రమేష్, గోగు శ్రీనివాస్ తదితర యువత ముఖ్యపాత్ర పోషించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ కాల్వ శ్రీరాంపూర్ మండల ఇన్ఛార్జి కళ్ళపల్లి సాగర్ మాట్లాడుతూ...మేము ఆలయ ఫౌండేషన్ స్థాపకుడు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ స్ఫూర్తితో ప్రజాసేవను ప్రధాన ధ్యేయంగా కొనసాగిస్తున్నాము. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు.ఈ శిబిరంలో 200 మందికి పైగా పేషెంట్లకు ఉచితంగా కంటి మందులు, ఐ డ్రాప్స్, అద్దాలు పంపిణీ చేయగా, 35 మంది రోగులను ఆపరేషన్ కోసం ఎంపిక చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు.శిబిర విజయవంతానికి తమ సేవలందించిన వైద్యుల్లో డాక్టర్ సంధ్య రాణి, హాస్పిటల్ సిబ్బంది బండారి లావణ్య, ఎ.ఎన్.ఎమ్ సుజాత ముఖ్యపాత్ర పోషించగా, ఆలయ ఫౌండేషన్ సహాయ సిబ్బంది దుంపేటి అనిల్, బండారి ఈశ్వర్ తదితరులు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు ఫౌండేషన్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు.

# మెదక్ జిల్లా రుక్మాపూర్ గ్రామంలో రైతుల ఆవేదన

## - కొత్త రకం వరి విత్తనాలు తీసుకున్న రైతులు

## - తీవ్ర నష్టంలో గింజలు రాక రైతులు లబోదిబోమంటూ ఆవేదన

మెదక్.నవంబర్ 07 (ఆకాంక్ష): మెదక్ మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో కొత్త రకం వరి విత్తనాలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటకు గింజలు రాకపోవడంతో రైతులు ఆర్థికంగా కుదేలయ్యి, తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే, ఒక విత్తన కంపెనీ అధిక దిగుబడితో పాటు పంట తరువాత ప్రభుత్వ మద్దతు ధర కంటే ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి "వరి రకం 45" మరియు "47" అనే విత్తనాలను రైతులకు విక్రయించింది. అధిక లాభం వస్తుందనే ఆశతో సుమారు 40 మంది రైతులు ఈ విత్తనాలను 100 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో వేసుకున్నారు.అయితే పంట పుష్ప దశకు వచ్చిన తర్వాత పిలకలు చాలా తక్కువగా రావడంతో పాటు గింజలు కూడా ఏర్పడక పోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. పంట పూర్తిగా ఎండిపోవడంతో రైతులు లక్షల రూపాయల నష్టాన్ని చవిచూశారు. తమ కష్టార్జిత డబ్బుతో విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేసిన పంట ఇంత దుస్థితికి గురవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత విత్తన కంపెనీ సూపర్వైజర్కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందన లభించలేదని వారు తెలిపారు. ఈ విషయంపై రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధిత రైతులను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ ం "రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నష్టపోయిన



పంటల నమూనాలను సేకరించి ల్యాబ్కు పంపించాం. ఈ ఘటనపై పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపించాం" అని తెలిపారు.రైతులు ప్రభుత్వాన్ని, వ్యవసాయ శాఖను వేడుకుంటూ ం తమ నష్టానికి తక్షణ పరిహారం అందించాలని, తప్పిద విత్తనాలు సరఫరా చేసిన సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో రైతుల ఇళ్లల్లో ఆవేదన వాతావరణం నెలకొంది. ఆశతో వేసుకున్న పంట గింజలు రాకపోవడంతో కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోతున్నాయి. పంట కాలం చివరలో ఇలాంటి ఘటన జరగడం రైతుల జీవనాధారంపై తీవ్ర ప్రభావం చూపిందని గ్రామస్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# ధర్మారం మండలంలో విషాహారం తిని 36 గొర్రెల మృతి



ధర్మారం.నవంబర్ 07 (ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పెర్కపల్లి గ్రామంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. విషాహారం తిని ఒకేసారి 36 గొర్రెలు మృతి చెందాయి. ఈ సంఘటనతో గ్రామమంతా విషాద ఛాయలు నెలకొన్నాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...గ్రామంలో నాలుగు గొర్రెల మందలు మేత కోసం కోసిన వరి పొలాల్లోకి వెళ్లాయి. రెండు రోజులుగా గ్రామ శివారులో గొర్రెలు మేస్తున్నాయి. అయితే గురువారం రాత్రి అనంతరం అవి ఒక్కొక్కటిగా కుప్పకూలి చనిపోవడం గ్రామస్థులను కలవరపరిచింది.మరణించిన గొర్రెల వివరాలు ఇలా ఉన్నాయి: మొట్టే తిరుపతి వద్ద 8, ఈర్ల మల్లయ్య వద్ద 6, అచ్చె రాజయ్య వద్ద 5, అపాల శ్రీనివాస్ వద్ద 5, చంద్రయ్య వద్ద 4, కచ్చు పోచయ్య వద్ద 3, చిమ్మాల్లా రవి వద్ద 3, ఈర్ల భూమయ్య వద్ద 2 గొర్రెలు మృతి చెందాయి. మొత్తం 36 మూగజీవాలు ప్రాణాలు కోల్పోయాయి.మృతి చెందిన గొర్రెలు సుమారు రూ.3 లక్షల 60 వేల విలువ చేసే వాటిగా అంచనా వేస్తున్నారు. ఈ ఘటనతో బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. మరో 40 గొర్రెలు అస్వస్థతకు గురైనట్లు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ధర్మారం వెటర్నరీ వైద్యాధికారి అజయ్ కుమార్ గ్రామానికి చేరుకొని, మిగిలిన అస్వస్థ గొర్రెలకు అత్యవసర చికిత్స అందించారు.గ్రామంలో పెద్ద ఎత్తున గొర్రెలు చనిపోవడంతో వాతావరణం విషాదంగా మారింది. ప్రాణాలను కోల్పోయిన మూగజీవాల నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని, నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని గొర్రెల పెంపకందారులు విజ్ఞప్తి చేశారు.


# రామగుండంలో ఔరంగజేబు పాలన సాగుతోంది

**-పోచమ్మని కొట్టినోడు కొసెల్లడు...!!**

**- హిందూ మనోభావాలు దెబ్బతీసినోళ్లు భస్మం అయితారు...**

**- రామగుండం నియోజకవర్గ బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి...**





గోదావరిఖని. నవంబర్ 7(ఆకాంక్ష) :పోచమ్మని కొట్టినోడు కొసెల్లడు అని గ్రామదేవతలు అయిన మైసమ్మ, వేలుపమ్మ, పోచమ్మ గుళ్లు కూల్చివేసిన నేపథ్యంలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సంఘటనకు సంబంధించిన కారకులను తీవ్ర స్థాయిలో శపించారు రామగుండం బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు శుక్రవారం కూల్చిన ఆలయాలను వారు సందర్శించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామదేవతల గుళ్లను కూల్చిన మూరు?లంతా మట్టి కొట్టుకుపోతారు అని అన్నారు. హిందూ మనోభావాలు దెబ్బతీసినోళ్లు భస్మం అయితారు అని తెలిపారు. రామగుండంలో ఔరంగజేబు పాలన సాగుతుందని తీవ్ర ఆరోపణలు చేశారు. సంఘటనకు ఎమ్మెల్యే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. ఏది ఏమైనా గ్రామదేవతల గుళ్లను కూల్చడం పిచ్చి తుగ్లక్ పని అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య,జక్కన బాలు,బూడిద హర్ష,బండారి శ్యాం కుమార్,శిలారపు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎసియస్ చైర్మన్ ని మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిసిన నిత్యం నిఘా చీఫ్ ఎడిటర్ బూర నగేష్ గౌడ్

**-అర్హులైన రైతులకి సకాలంలో రుణాలు అందించాలి**

**-రైతుల జీవనమానుగడకి సహకరించాలి**

**-నిత్యం నిఘా చీఫ్ ఎడిటర్ బూర నగేష్ గౌడ్**



(నవంబర్ 07 (ఆకాంక్ష న్యూస్) వరంగల్ / వర్ధన్నపేట:వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని పి ఏ సి యస్ చైర్మన్ గా పదవి భాధ్యతలు నిర్వహిస్తున్న కౌడగాని రాజేష్ ఖన్నని మర్యాదపూర్వకంగా కొత్తపల్లి గ్రామంలో తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన నిత్యం నిఘా పత్రిక చీఫ్ ఎడిటర్ నగేష్ గౌడ్. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, పి ఏ సి యస్ లో చైర్మన్ గా పదవి భాధ్యతలు నిర్వహిస్తున్న కౌడగాని రాజేష్ ఖన్న గత కొన్ని సంవత్సరాలనుండి అర్హులైన రైతులకి సకాలంలో రుణాలు అందించి, పలువురి రైతులకి సకాలంలో రుణాలు అందజేసిన వ్యక్తిగా ప్రశంసలు పొందారని అన్నారు. ఈ వచ్చే కరీఫ్ సీజన్ కి కూడా అకాల వర్షాలతో వరి, పత్తి పంటలు మునిగి నష్టపోయి అనేక మంది రైతులు అరిగోస పడుతున్నారని, వారిలో అర్హులైన రైతులకి రుణాలు అందించి సహకరించాలని,మున్ముందు ఉన్నతమైన పదవులు పొందాలని నిత్యం నిఘా తరుపున మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. వీరితోపాటు స్టాఫ్ రిపోర్టర్ బూర అశోక్ గౌడ్ హనుమకొండ రిపోర్టర్ వెంకట్ రెడ్డి ఉన్నారు.





# అక్టోబర్ నెలలో విజయవంతంగా 240 ప్రసవాల నిర్వహణ

**- రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు**

**- మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు**

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

గోదావరిఖని. నవంబర్ -07(ఆకాంక్ష) : గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో రోగులకు మంచి వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష (రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ని సందర్శించి వైద్య బృందాన్ని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో అక్టోబర్ నెలలో 240 ప్రసూతులు నిర్వహించిన నేపథ్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్య అధికారులు, ఆసుపత్రి గైనకాలజిస్టులు, ఓ.పి. సిబ్బంది, తదితర సిబ్బంది ని కలెక్టర్ సన్మానించారు.రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చిన్నపిల్లల వైద్య చికిత్స నిమిత్తం అవసరమైన పరికరాలకు నిధులు సమకూర్చడం జరుగుతుందని, అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆసుపత్రి లోని ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమయ పాలన తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల నుంచి ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు తీసుకోవడానికి వీలు లేదని, డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిజిహెచ్ లో పని చేసే ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఐడీ కార్డులు జారీ చేయాలని అన్నారు. ఆసుపత్రి సెక్యూరిటీ పేషేంట్, పేషేంట్ సహాయకులతో అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లు తెలుస్తుందని, ఈ పద్దతి మార్చుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, ఆర్ఎంఓ డాక్టర్ రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దారి మైసమ్మ గుడుల కూల్చివేతపై హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆగ్రహ నిరసనలు



గోదావరిఖని.నవంబర్ 07(ఆకాంక్ష) : గోదావరిఖని నగరంలో దారి మైసమ్మ గుడులను కూల్చిన విధ్వంసాన్ని తీవ్రంగా ఖండిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహా నిరసన కార్యక్రమం జరిగింది. నగరంలోని ప్రధాన చౌరస్తాలోని పోచమ్మ గుడి ప్రాంగణం వద్ద అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, కుల సంఘాలు, హిందూ పరివార క్షేత్రాల నాయకులు, బస్తీ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని హిందూ దేవాలయాల కూల్చివేతకు వ్యతిరేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల మహేష్, కొండపర్తి సంజీవ్ కుమార్ సమిష్టిగా భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. శనివారం రోజున కూల్చిన మైసమ్మ గుడుల వద్ద బస్తీ ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, ఆదివారం రోజున కూల్చిన గుడుల ప్రదేశాల్లో ప్రక్షాళన పూజలు, శుద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తదుపరి, హిందూ ఐక్యవేదిక నాయకత్వంలో వివిధ సంఘాల సమన్వయంతో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా గుడులను కూల్చిన మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీని వెంటనే సస్పెండ్ చేయాలని, ఎమ్మెల్యే కనుసన్నల్లో జరిగిన ఈ విధ్వంసకాండకు రామగుండం ఎమ్మెల్యే ప్రజల ముందుకు వచ్చి క్షమాపణలు చెప్పాలని, జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ స్పందించకపోవడంతో ఆగ్రహించిన హిందూ నాయకులు రాజీవ్ రహదారిపై కూర్చొని రాస్తారోకో నిర్వహించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్, ఏసీపీ మడత రమేష్ మధ్యవర్తిత్వం వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌తో చర్చలు జరిపి, స్వయంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో హిందూ నాయకులు నిరసనను విరమించారు.ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక నాయకులు కోమల మహేష్, కొండపర్తి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ... దారి మైసమ్మ గుడులను కూల్చడమే కాకుండా, అక్కడ మలమూత్ర విసర్జనలు చేస్తారని చెప్పిన అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ వ్యాఖ్యలు హిందూ సమాజాన్ని అవమానించేవి. ఇది చట్ట విరుద్ధ చర్య. ఇలాంటి అవమానకర వ్యాఖ్యలపై హైకోర్టును ఆశ్రయిస్తాం" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నిరసనలో వివిధ హిందూ సంస్థల నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్, కౌశిక హరి, రామ్మూర్తి గౌడ్, రసమల జనార్ధన్, ఇసంపల్లి వెంకన్న, కందుల సంధ్యారాణి, సులువ లక్ష్మీ నరసయ్య, అచ్చ వేణు, సురేష్ భవాని, దామోదర్ రెడ్డి, బక్కి కిషన్, యాదగిరి సత్తయ్య, అంబటి నరేష్ యాదవ్, అయోధ్య రవీందర్, అడిగోప్పుల రాజు, పైతరి రాజు, సంతోష్ రెడ్డి, రావుల మధు, వడ్లకొండ రవీందర్, మంథని శ్రావణ్, వడ్లూరు దేవయ్య, కొండపర్తి నరహరి, ఐలన్న, లింగయ్య యాదవ్, ఎంచర్ల మహేష్, పున్నం శశికుమార్, పిడుగు కృష్ణ, ప్రవీణ్ కుమార్, సింహాచలం రత్నాకర్, అయితే పవన్, మిట్టపల్లి సతీష్, అపర్ణ, గుండెబోయిన భూమయ్య, బొబ్బిలి సతీష్, వాసర్ల జోసెఫ్, దొమ్మేటి వాసు తదితరులు పాల్గొన్నారు.నగరంలోని పలు బస్తీల నుంచి వందలాది మంది హిందూ భక్తులు, యువకులు, మహిళలు నిరసనలో పాల్గొని "గుడులను కూల్చిన వారిని శిక్షించాలి", "మైసమ్మ మాతకు న్యాయం చేయాలి" అంటూ నినాదాలు చేశారు.

గోదావరిఖని అంతటా ఈ నిరసనతో హిందూ ఐక్యత ప్రతిధ్వనించింది.

# గురుకుల పాఠశాలలో హోరా హోరీగా కొనసాగుతున్న జోనల్ స్పోర్ట్స్

**క్రీడా పోటీలను పర్యవేక్షించిన మల్టీ జోనల్ అధికారి అలివేలు**





వరంగల్/రాయపర్తి/నవంబర్ 07 :రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ రెండవ రోజు క్రీడా పోటీలు కొనసాగా విద్యార్థిలు ఉత్సాహంగా పాల్గొగా. ఈ క్రీడా పోటీలను మల్టీ జోనల్ అధికారి అలివేలు తోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ సరిత పర్యవేక్షించారు.అథ్లెట్స్ లో భాగంగాలి అండర్ 17 విభాగంలో 1500మీటర్ల రన్నింగ్ లో రాయపర్తి పాఠశాలకు చెందిన విద్యార్థిని మన్విత ,మొదటి స్థానం, పరకాల పాఠశాల విద్యార్థినీ సుస్మిత ద్వితీయ స్థానం, ధర్మసాగర్ పాఠశాల చెందిన విద్యార్థిని ధరణి, తృతీయ స్థానాన్ని సాధించారు. లిఅండర్ 19 విభాగంలో సిహెచ్ చరిష్మా ప్రథమ స్థానం, మడికొండ.పి కీర్తిజోష్నా, ద్వితీయ స్థానం. మహబూబాబాద్, వర్షిని తేజ, తృతీయ స్థానం నిలిచారు, 200 మీటర్స్ అండర్ 14 విభాగంలో కీర్తన ఆత్మకూర్ మొదటి స్థానం, జ్ఞానేశ్వరి పర్వతగిరి ద్వితీయ స్థానం,శ్రీహర్ష హసన్పర్తి తృతీయ స్థానం.లి అండర్ 17 విభాగంలోలి చందన శ్రీ మడికొండ మొదటి స్థానం, అనిత రాయపర్తి ద్వితీయ స్థానం, నిక్షిత ధర్మసాగర్ తృతీయ స్థానం, అండర్ 19 విభాగంలో పి అశ్విని మహబూబాబాద్ మొదటి స్థానం,సుష్మ మడికొండ ద్వితీయ స్థానం, వర్షిని తేజ రాయపర్తి తృతీయ స్థానంలో గెలుపొందారు.100 మీటర్స్ అండర్ 14 విభాగంలో ఏ మేఘన దుగ్గొండి ఫస్ట్ ప్లేస్, బి జ్ఞానేశ్వరి పర్వతగిరి సెకండ్ ప్లేస్,అండర్ 17 విభాగంలో ఏం చందన శ్రీ ఫస్ట్ ప్లేస్ మడికొండ, జి అంజలి నరసింహులపేట సెకండ్ గెలుపొందారు. అండర్ 19 విభాగంలో పి అశ్విని మహబూబాబాద్ ఫస్ట్ ప్లేస్ హిందూ రాయపర్తి సెకండ్ ప్లేస్ గెలుపొందారు.

# ఆరోగ్యం

## మీరు ఎంతకాలం బతుకుతారో ఇలా తెలుసుకోవచ్చు



మన వేళ్ల గోళ్లలోనే మొత్తం మన జీవిత రహస్యం దాగి ఉందని మీకు తెలుసా? మీ వేలి గోళ్లు ఎంత వేగంగా పెరుగుతాయో దాని ఆధారంగా మీ జీవితకాలం అంచనా వేయవచ్చని హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో జన్యుశాస్త్రంలో నిపుణుడు డాక్టర్ డేవిడ్ సింక్లైర్ తెలిపారు. మన శరీరం కొత్త, ఆరోగ్యకరమైన కణాలను ఉత్పత్తి చేసే రేటుకు గోళ్ల ఆరోగ్యం కీలక సూచిక అని తెలిపారు. ఇది ఎంత త్వరగా జరిగితే, వయస్సు సంబంధిత క్షీణత నుండి మనం రక్షించబడే అవకాశం అంత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఓ పాడ్ కాస్ట్ లో డేవిడ్ మాట్లాడుతూ..మీ గోళ్ల పెరుగుదల రేటు మీరు వృద్ధాప్యం అవుతున్నారా లేదా అనేదానికి సంకేతమని తెలిపారు. 1979లో జరిగిన ఒక అధ్యయనాన్ని డేవిడ్ ప్రస్తావించారు. ఆ అధ్యయనంలో భాగంగా సైంటిస్టులు వందలాది మంది గోళ్లకు చిన్న కొలత టేపులను అతికించి కొన్ని సంవత్సరాల పాటు వాటి పెరుగుదలను ట్రాక్ చేశారు. 30 సంవత్సరాల ఏజ్ నుండి వారపు వేలుగోళ్ల పెరుగుదల రేటు సంవత్సరానికి 0.5 శాతం తగ్గిందని సైంటిస్టులు కనుగొన్నారు. గోళ్లు దీని కంటే వేగంగా పెరుగుతుంటే, మీ వయస్సులో ఉన్న ఇతర వ్యక్తుల కంటే మీరు వాటిని తరచుగా కత్తిరించాల్సి వస్తే మీరు సగటు కంటే నెమ్మదిగా వృద్ధాప్యం చెందుతున్నారనడానికి ఇది సంకేతం కావచ్చు అని అధ్యయన పరిశోధకులు సూచించారు. తన గోర్లు వాటి పెరుగుదలలో మందగమనం చెందుతున్నాయా లేదా అనే దానిపై తాను శ్రద్ధ వహిస్తానని, తన గోళ్లను కత్తిరించుకోవాల్సిన ప్రతిసారీ తాను ఎంత తరచుగా తన గోళ్లను కత్తిరించుకున్నానని అని ఆలోచిస్తూ ఉంటానని డేవిడ్ తెలిపారు. మన వయసు పెరిగే కొద్దీ రక్త ప్రసరణ మందగించడం వల్ల వయస్సు గోళ్ల పెరుగుదలను ప్రభావితం చేస్తుందని,అంటే గోళ్లకు పెరుగుదలకు ఆజ్యం పోసే పోషకాలు తక్కువగా లభిస్తాయని తెలిపారు. దీనికి అనేక ఇతర కారణాలు కూడా ఉంటాయన్నారు. తీసుకునే ఆహారం, గోళ్ల లోపాలు ఉన్నవారిలో గోళ్ల పెరుగుదల నెమ్మదిగా ఉండటం వంటివి ఉంటాయి. వేలి గోళ్లు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కీలకమైన సంకేతంగా కూడా ఉండవచ్చన్నారు. వృద్ధులలో గోళ్లపై గట్లు ఏర్పడటం సర్వసాధారణం, ఎందుకంటే అవి వృద్ధాప్యానికి సాధారణ సంకేతం, కొత్త కణాల ఉత్పత్తి మందగించడం వల్ల ఇవి సంభవిస్తాయి. అయితే యువతలో అవి అనేక ఆరోగ్య సమస్యలకు సంకేతంగా కూడా ఉండవచ్చు. గవదబిళ్ళలు, మధుమేహం, హైపర్‌పారాథైరాయిడిజం వంటి ఆరోగ్య సమస్యలకు ఇది సంకేతం అవొచ్చని నిపుణులు కూడా చెబుతున్నారు.

## ఇడ్లీ,దోశ, పూరీ వద్దు..ఓ కప్పు పొద్దున్నే ఇది తింటే ఏ రోగాలు రావు,ఎలా చేయాలంటే






ఈ రోజుల్లో ఏది ఉన్నా లేకున్నా ఆరోగ్యం ఉంటే చాలు రా బాబు అనుకుంటున్నారు అంతా. అందుకే చాలామంది ఏది పడితే అది తినకుండా ఆరోగ్యకరమైన ఫుడ్ నే తింటున్నారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఆరోగ్యంగా ఉండటానికి అవి తినండి, ఇవి తినండి అని ప్రజలకు సూచిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఫుడ్ అంటే అందరికీ గుర్తుకొచ్చేది మిల్లెట్స్. ఎండాకాలం ఆల్రెడీ స్టార్ట్ అయ్యింది. వేసవిలో చలువచేసి నీరసం రాకుండా రోజంతా యాక్టివ్ గా ఆరోగ్యంగాఉండడానికి ఉదయాన్నే ఒకకప్పు రాగులతో చేసిన రైస్ తినాల్సిందే. అయితే దీనిని ఇంట్లో తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

రాగులతో బ్రేక్ ఫాస్ట్ చేయడానికి కావాల్సిన పదార్థాలు రాగులు పెసరపప్పు నీళ్లు ఉప్పు పచ్చిమిర్చి జీలకర్ర ఇంగువ జీడిపప్పు మిరియాలు జీడిపప్పు

తయారీ విధానం -ముందుగా 1 టీగ్లాసు రాగులను శుభ్రంగా కడిగా రాత్రంతా నానబెట్టుకోవాలి. -తర్వాత 1 కప్పు పెసరప్పుని కలుపుతూ ఆయిల్ లేకుండా మంచి వాసన వచ్చేదాకా వేయించి పక్కనపెట్టాలి. చల్లారిన తర్వాత వీటిని నీళ్లు పోసి 1 గంటపాటు నానబెట్టాలి. -తర్వాత స్టవ్ మీద గిన్నె పెట్టి 8 గ్లాసుల నీళ్లు పోసి నీళ్లు కొంచెం వేడయ్యాక అందులో నానబెట్టిన రాగులను వేయాలి. -రాగులు సగం ఉడికిన తర్వాత అందులో వేయించి నానబెట్టిన పెసరపప్పు వేసి కలిపి నెమ్మదిగా ఉడకనివ్వాలి. -ఉడికి దగ్గరపడిన తర్వాత అందులో రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి. -రాగులు, పెసరపప్పు ఉడికిన తర్వాత స్టవ్ మీద నుంచి దించి పక్కపెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ లో 1 స్పూన్ నెయ్యి వేడి చేసి అందులో గుప్పెడు జీడిపప్పు, పావు టీస్పూన్ జీలకర్ర, 1 స్పూన్ కచ్చాపచ్చాగా దంచిన మిరియాలు, రెండు పచ్చిమిర్చి చీలికలు, సన్నగా కట్ చేసిన 1 స్పూన్ అల్లం ముక్కలు,పావు స్పూన్ ఇంగువ, కరివేపాకు వేసి వేయించుకోవాలి. -తర్వాత ఈ తిరగమాతను రాగులు, పెసరపప్పుతో చేసిన మిశ్రమంలో వేసి కలిపితే తినడానికి రెడీ.

## చిలకలూరిపేట స్పెషల్ స్వీట్ రెసిపి.. వేళ్లు కూడా జుర్రుకొని తింటారు,ఎలా చేయాలంటే



పాలతాళికలు ఎప్పుడైనా తిన్నారా? తెలుగు రాష్ట్రాలలోని చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా పండుగల సమయంలో వీటిని ఎక్కువగా ఇళ్లల్లో చేస్తుంటారు. వినాయకచవితి సందర్భంగా ప్రత్యేకంగా దీనిని ఇంట్లో చేస్తారు. చిలకలూరిపేట, కోనసీయ ఏరియాల్లో అయితే దాదాపు ప్రతి ఇంట్లో దీనిని చేస్తుంటారు. వీటి టేస్ట్ ఒక్కసారి తింటే జన్మలో మర్చిపోరు. దీనిని తయారుచేయడం కూడా చాలా ఈజీ. చాలా రుచికరంగా ఉండే పాలతాళికలను ఇంట్లోనే ఈజీగా తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

పాలతాళికలు తయారీకి కావాల్సిన పదార్థాలు బియ్యంపిండి యాలకలు పాలు బెల్లం సగ్గుబియ్యం నీళ్లు.

పాతతాళికలు తయారీ విధానం -పావు గ్లాస్ సగ్గ బియ్యం 1 గంటపాటు నానబెట్టుకోవాలి.

-తర్వాత ఓ బౌల్ లో రెండు గ్లాసుల బెల్లం వేసి అందులో 1 గ్లాసు నీళ్లు, నాలుగు యాలకలు వేసి కలుపి ఈ బౌల్ ని స్టవ్ మీద పెట్టి బాగా మరిగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసేయాలి. ఈ పాకం పూర్తిగా చల్లారనివ్వాలి. -తర్వాత స్టవ్ మీద ఓ పాన్ పెట్టి అందులో ఒకటిన్నర గ్లాసు నీళ్లు పోసి అందులో రెండు స్పూన్ల బెల్లం, 1 స్పూన్ నెయ్యి వేసి నీళ్లు బాగా మరిగిన తర్వాత మంట తగ్గించి ఇందులో 1 గ్లాసు బియ్యం పిండి వేసి ఉండలు లేకుండా దగ్గరపడేవరకు కలిపి స్టవ్ ఆఫ్ చేసి చల్లారనివ్వాలి. -చల్లారిన తర్వాత దానిని చపాతి పిండి కలిపినట్లు కలుపుకోవాలి. -తర్వాత చేతికి ఆయిల్ తీసుకొని కొంచెం కొంచెంగా పిండి తీసుకొని తాళికలుగా(పొడవుగా తీగలా) చేసుకోండి. -తర్వాత స్టవ్ మీద పాన్ లో మూడు గ్లాసుల పాలు పోసి బాగా కాగిన తర్వాత అందులో నానబెట్టిన సగ్గుబియ్యం వేసి ఉడికించుకోవాలి. సగ్గుబియ్యం పైకి తేలితే ఉడికినట్లే. -తర్వాత అందులో తాళికలు వేసేయాలి. అసలు కలపకూడదని గుర్తుంచుకోండి. మంటలను సిమ్ లో పెట్టి 7-8 నిమిషాలు ఉడికించుకోవాలి. -ఈలోగా ఓ బౌల్ లో 1 స్పూన్ల బియ్యం పిండి, కొంచెం పాలు పోసి ఉండలు లేకుండా కలిపి ఈ మెత్తాన్ని స్టవ్ మీద ఉన్న తాళికలలో కొంచెం కొంచెంగా వేసుకోండి. 2 నిమిషాలు ఉడికించి తర్వాత స్టవ్ ఆఫ్ చేయండి. -2 నిమిషాల తర్వాత అందులో ముందుగా రెడీ చేసిన బెల్లం పాకం వేసి కలపండి. తర్వాత ఇందులో వేయించిన జీడిపప్పు, కిస్మిస్ వేసి కలపండి. అంతే పాలతాళికలు రెడీ.



## శివుడికి అత్యంత ఇష్టమైన రెసిపి

శివుడు ఆగ్న లేనిదే చీమ కూడ కదలదు అంటారు. సకల చరాచర జగత్తుకు లయకారకుడు ఆ పరమేశ్వరుడు లింగోద్భవం చెందిన పవిత్ర దినమే మహాశివరాత్రి. యావత్ సృష్టిని నడిపించే ఆ శంభుడే మాఘ మాసం బహుళ చతుర్ధశి రోజు అనంత భక్త కోటి కోసం శివలింగంగా ఆవిర్భవించిన దినం కావడంతో మహాశివరాత్రిగా పరిగణిస్తారు. ఈ ఏడాది మహాశివరాత్రిని ఫిబ్రవరి 26న జరుపుకుంటారు. మహాశివరాత్రి సందర్భంగా శివుడికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ రోజు శివుడు, పార్వతిదేవికి దేవాలయాలు,ఇళ్లలో నైవేద్యాలు సమర్పిస్తారు, దీనిలో తాండైని ప్రత్యేక ప్రసాదంగా సమర్పిస్తారు. మీరు కూడా ఈ మహాశివరాత్రికి మీ ఇంట్లో శివుడికి అత్యంత ఇష్టమైన తండైని తయారు చేయాలనుకుంటే ఎలా చేయాలో ఇక్కడ చూడండి.

తాండై తయారీకి కావాల్సిన పదార్థాలు -అరకప్పు బాదంపప్పు -2 టేబుల్ స్పూన్లు గసగసాలు -2 టేబుల్ స్పూన్లు పుచ్చకాయ గింజలు -2 టేబుల్ స్పూన్లు సోంపు గింజలు -8-10 నల్ల మిరియాలు -6-8 ఏలకులు -10-12 కుంకుమపువ్వు రేకులు -2 టేబుల్ స్పూన్లు రోజ్ వాటర్ లేదా ఎండిన గులాబీ రేకులు -అర కప్పు చక్కెర -1 లీటరు పాలు -అరకప్పు కప్పు చల్లటి నీరు -8-10 జీడిపప్పు,పిస్తాపప్పులు తాండై

తయారీవిధానం -ముందుగా బాదం, గసగసాలు, బాదం, సోంపు, నల్ల మిరియాలు, ఏలకులను నీటిలో 4-5 గంటలు నానబెట్టండి. -తర్వాత వీటిని మిక్సీలో వేసి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేయాలి. -ఈ పేస్ట్‌ను ఒక పెద్ద పాత్రలో పోసి ఇందులో చల్లటి నీరు పోసి బాగా ఫిల్టర్ చేయండి. -ఇప్పుడు అందులో పాలు, చక్కెర, రోజ్ వాటర్ కలపండి. పైన కుంకుమపువ్వు వేసి తాండై 1-2 గంటలు ఫ్రిజ్‌లో చల్లబరచండి. -గ్లాసులో తాండై పోసి..తరిగిన జీడిపప్పు, పిస్తాపప్పులతో అలంకరించి సర్వ్ చేయాలి. -ఈ మహాశివరాత్రిక మహాదేవునికి ఇష్టమైన ప్రసాదం తాండైని తయారు చేసి దానిని ఈశ్వరుడికి సమర్పించి,తర్వాత ప్రసాదంగా మీరు స్వీకరించండి.

# సినిమా న్యూస్



# అక్కడ కూడా ఇక్కడ లాగే అందలం!



ఢిల్లీ బ్యూటీ రాశీఖన్నా ప్రయాణం టాలీవుడ్, కోలీవుడ్ లో ఎలా సాగిందో చెప్పాల్సిన పనిలేదు. రాశీఖన్నాకి వచ్చినన్నీ అవకాశాలు మరే నటికి రాలేదు. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు రెండు భాషల్లోనూ అవకాశాలు అందుకుంది. మీడియం హీరోలకు పర్ఫెక్ట్ జోడీగా సెట్ అయింది. కానీ ఫలితాలు మాత్రం కను చూపుఎ మేర ఎక్కడా కనిపించవు. అవకాశాలు అందుకున్నంత వేగంగా అమ్మడి ఖాతాలో విజయాలైతే నమోదు కాలేదు. ఈ విషయంలో రాశీఖన్నా ఎంతో లక్కీ. సాధారణంగా విజయాలు ఉంటే తప్ప అవకాశాలు రావు . కానీ రాశీకి విజయాలులేకపోయినా అవకాశాలు వచ్చాయి. టాలీవుడ్ లో వచ్చినంత కాలం అలాగే ఛాన్సులొచ్చాయి. ఇదే సన్నివేశాన్ని కోలీవుడ్ లో కూడా చూపించింది. ఇలా ఇన్ని అవకాశాలు ఎలా సాధ్యమంటే? ప్రతిభతో దక్కించుకుందా? అంటే అమ్మడు గొప్ప పెర్ఫార్మర్ కూడా కాదు. ఎలాంటి పాత్ర అయినా ఒకేలా నటిస్తుందనే విమర్శ తొలి నుంచి ఉంది. అన్ని సినిమాల్లో నటించిన అనుభవం ఉన్నా? పాత్రలో ఎలాంటి వైవిధ్యత చూపించని ప్రదర్శన ఇస్తుంది. అయినా అవకాశాలు అందుకుందంటే ? కారణం లక్ అనే చెప్పాలి. బాలీవుడ్ లో బిజీ బిజీగా: అయితే ఇదంతా రెండు..మూడేళ్ల క్రితం నాటి కథ. ప్రస్తుతం తెలుగు, తమిళ్ లో అమ్మడికి పెద్దగా అవకాశాలు రాలేదు. దీంతో ఈ గ్యాప్ లో బాలీవుడ్ లోనే ఎక్కువ సినిమాలు చేస్తోంది. అయితే అక్కడ కూడా ఇక్కడ లాగే అమ్మడిని అందలం ఎక్కిస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో ఓ రెండు..మూడు సినిమాలు చేస్తోంది. 120 'బహదూర్ ' , – తాల్కన్ మెయిన్ ఏక్–, – బ్రిడ్జి– చిత్రాల్లో నటిస్తోంది. ఆన్ సెట్స్ లో ఉన్న చిత్రాలివి. అన్ని పనులు పూర్తి చేసుకుని వచ్చే ఏడాది రిలీజ్ కానున్నాయి. రాశీఖన్నా లక్కీ గాళ్: గత ఏడాది –యోధ–,– ది సబర్మతి రిపోర్ట్– లాంటి చిత్రాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అవేవి సరిగ్గా ఆడలేదు. అయినా సరే అమ్మడికి హిందీలో అవకాశాలు క్యూ కడుతున్నాయి.

# టాక్సిక్ పై అంచనాలను పెంచేసిన రుక్మిణి



కన్నడ రాక్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న టాక్సిక్ మూవీ భారీ స్థాయిలో రూపొందుతున్న విషయం తెలిసిందే. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 19న రిలీజ్ కానుందని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. కానీ రీసెంట్ గా ఈ సినిమా వాయిదా పడుతుందని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షించాయి. అయితే ఈ వార్తలను ఖండిస్తూ తమ సినిమా కచ్చితంగా మార్చి 19నే రిలీజ్ కానుందని మేకర్స్ చెప్పడంతో టాక్సిక్ రిలీజ్ విషయంలో అందరికీ క్లారిటీ వచ్చింది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఓ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. టాక్సిక్ కోసం రుక్మిణి ఇప్పటికే పలు షెడ్యూల్స్ షూటింగ్ ను కూడా పూర్తి చేశారు. టాక్సిక్ లో రుక్మిణి వసంత్ నటిస్తున్న విషయాన్ని చిత్ర యూనిట్ ఇంకా అధికారికంగా వెల్లడించనప్పటికీ రీసెంట్ గా ఈ విషయమై రుక్మిణి ఓ హింట్ ఇచ్చారు. తాజాగా ఇన్‌స్టాలో ఫ్యాన్స్ తో ఇంటరాక్ట్ అయిన రుక్మిణి టాక్సిక్ మూవీ వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను షేర్ చేసుకోవడంతో పాటూ ఆ సినిమాను తెగ పొగిడేశారు. ఇప్పటివరకు కన్నడ, ఇండియన్ సినిమాలో చూడని విధంగా టాక్సిక్ రూపొందుతుందని, గీతూ ఈ మూవీని చాలా పకడ్బందీగా తెరకెక్కిస్తున్నారని చెప్పుకొచ్చారు. సినిమాలో నటించే ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేసినప్పుడు సహజంగానే సగటు చిత్రంపై అంచనాలు పెరుగుతాయి. అందులోనూ రుక్మిణి లాంటి టాలెంటెడ్ నటి ఈ విషయాన్ని చెప్పడంతో టాక్సిక్ లో ఆడియన్స్ ను అంతగా ఎట్రాక్ట్ చేసే విషయమేంటో చూడ్డానికి ఆడియన్స్ చాలా ఎగ్జైటింగ్ గా ఉన్నారు. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో నయనతార, హుమా ఖురేసి, తారా సుతారియా కీలకపాత్రల్లో నటిస్తుండగా, కెవిఎన్ ప్రొడక్షన్స్ టాక్సిక్ ను భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది.

# తెరపై ప్రతి మిషన్‌ని జయించే నటుడి జీవితమే ఒక ఓటమి!



వెండితెరపై గగుర్పాటుకు గురి చేసే సాహసవిన్యాసాలతో కట్టిపడేయడంలోనే కాదు, ఆఫ్ ద స్క్రీన్ మగువలతో రొమాన్స్ చేయడంలోను టామ్ క్రూజ్ రికార్డు అసాధారణమైనది. ఇప్పటికే అతడు నలుగురు భార్యలకు విడాకులిచ్చాడు. ఎంతో మందితో డేటింగులు చేసినా మధ్యలోనే బ్రేకప్‌లు చెప్పాడు. ఇటీవలే రెండేళ్లుగా తనకంటే చాలా చిన్న వయసు ఉన్న అమ్మాయితో టామ్ క్రూజ్ ప్రేమలో ఉన్నాడని కథనాలొచ్చాయి. 63 ఏళ్ల వయసులో 37 ఏళ్ల నటితో ఏడాది కాలంగా ప్రేమలో పూర్తిగా మునిగిపోయాడు. టామ్ క్రూజ్ – అనా డి ఆర్మాస్ జంట రెగ్యులర్ గా మీడియా హెడ్ లైన్స్ లోకొస్తూనే ఉన్నారు. ఆ ఇద్దరూ సన్నిహితంగా ఉన్న ఫోటోలు, వీడియోలు ఎప్పటికప్పుడు అంతర్జాలంలో వైరల్ అవుతూనే ఉన్నాయి. ఇటీవల ఈ జంట బాగా క్లోజ్ అయిపోయారు. వెర్మోంట్‌లో కలిసి రొమాంటిక్ డేట్‌ని ఆస్వాధించారు. ఇటీవల పెళ్లికి సిద్ధమవుతున్నారని కూడా ప్రచారమైంది. ఆ ఇద్దరి మధ్యా విడదీయరాని బంధం గురించి మాట్లాడుకున్నారు. ఈ మ్యాచ్‌కు టామ్ క్రూజ్ సైంటాలజీ సలహాదారుల నుండి అరుదైన ఆమోదం లభించిందని చర్చ జరిగింది. కానీ ఇప్పుడు వీటన్నిటికీ భిన్నమైన వార్త వినాల్సి వస్తోంది. టామ్ కి అత్యంత సన్నిహితులు ఈ ఇద్దరి బంధం ముగింపు దశకు చేరుకుందని చెబుతున్నారు. ఇద్దరి మధ్యా ఏం జరిగిందో టామ్ క్రూజ్ అనాకు దూరమయ్యాడని కథనాలొస్తున్నాయి. కానీ అనా స్వయంగా వెనక్కి తగ్గిందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. టామ్ క్రూజ్ ప్రస్తుత స్థితి అశాంతితో ఉందని, అతడి ఆత్మవిశ్వాసం, గర్వం, విచారం మధ్య ఊగిసలాట కనిపిస్తోందని గుసగుస వినిపిస్తోంది. టామ్ క్రూజ్ ఇది తన నిర్ణయం అని చెబుతుంటే, లేదు ఆమె మొదట వెళ్ళిపోయిందనే విచారంతో ఉన్నాడని కూడా స్నేహితులు చెప్పారు. టామ్ క్రూజ్ – అనా డి అర్మాస్ విడిపోవడానికి కారణం ఏమిటో ఇంకా స్పష్టత లేదు. కొన్ని నెలల డేటింగ్ లో టామ్ క్రూజ్ నిర్మాణాత్మక ఆలోచనల గురించి మాట్లాడుతుంటే, అనా తన స్వాతంత్ర్యంతో ఘర్షణ పడటం ప్రారంభించింది. ఆమె కెరీర్, ఫిట్‌నెస్, ఇంటర్వ్యూలు సహా రోజువారీ అలవాట్ల గురించి టామ్ క్రూజ్ అతిగా ఇన్వాల్వ్ అవుతున్నాడట. మొదట దేనినీ పెద్దగా పట్టించుకోకపోయినా, నెమ్మదిగా అది తనపై నియంత్రణలా అనిపించిందని అనా భావిస్తోందట. ఒకవైపు టామ్ కచ్చితత్వం వారి మధ్య వేగంగా దూరానికి దారితీసింది. అనా డి అర్మాస్ అతడి కాల్‌లను విస్మరించడం ప్రారంభించడంతో, చివరికి వారి మధ్య నిశ్శబ్దం రాజ్యమేలింది.

# ఆ గ్యాప్ ను కీర్తి ఇలా కవర్ చేస్తుందా?



నేను శైలజ తో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి సురేష్ చైల్డ్ ఆర్టిస్టుగా కూడా పలు సినిమాలు చేశారు. తెలుగు లో చేసిన మొదటి సినిమానే మంచి హిట్ అవడంతో తర్వాత కీర్తికి వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. తక్కువ టైమ్ లోనే తెలుగులోని స్టార్లతో కలిసి నటించిన కీర్తి, మహానటి సినిమాలో సావిత్రిగా నటించి నేషనల్ అవార్డు కూడా అందుకున్నారు.

వరుస సినిమాలను లైన్ లో పెట్టిన కీర్తి

కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్ననాటి స్నేహితుడు ఆంటోనీని ప్రేమించి పెళ్లి చేసుకున్న కీర్తి, పెళ్లి తర్వాత కాస్త స్పీడు తగ్గించిందని అందరూ అనుకున్నారు. పెళ్లికి ముందు ఒప్పుకున్న సినిమాలు తప్పించి కొత్త సినిమాలకు సైన్ చేయడం లేదని, పెళ్లైందని కీర్తికి ఆఫర్లు తగ్గాయా లేదా అమ్మడిని మెప్పించే కథలతో డైరెక్టర్లు ఆమెను సంప్రదించడం లేదా అని అందరూ అనుకుంటున్న టైమ్ లో కీర్తి మళ్లీ వరుసపెట్టి సినిమాలను లైన్ లో పెడుతున్నారు.

విజయ్ దేవరకొండతో రౌడీ జనార్ధన్ సౌత్ లో స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న కీర్తి సురేష్ ఇప్పుడు పలు భాషల్లో అద్భుతమైన లైనప్ తో ఆడియన్స్ ను అలరించడానికి రెడీ అవుతున్నారు. తెలుగులో విజయ్ దేవరకొండతో కలిసి రౌడీ జనార్ధన్ అనే రొమాంటిక్ యాక్షన్ మూవీ చేస్తున్న కీర్తి, హిందీలో ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కోసం అక్క అనే పీరియాడికల్ డ్రామాను కూడా చేస్తున్నారు. కోలీవుడ్ లో మిస్కిన్ తో కలిసి ఓ కోర్టు రూమా డ్రామా చేస్తున్న కీర్తి, దాంతో పాటూ రివాల్వర్ రీటా కూడా చేస్తున్న సంగతి తెలిసిందే. వీటితో పాటూ మలయాళ యాక్షన్ థ్రిల్లర్ తొట్టంలో కూడా కీర్తి కనిపించనున్నారు. చూస్తుంటే పెళ్లి తర్వాత వచ్చిన గ్యాప్ ను కీర్తి వరుస సినిమాలతో పూరించడానికే ఇలా సాలిడ్ లైనప్ తో రానుందని అనిపిస్తోంది. ఏదేమైనా రానున్న రోజుల్లో కీర్తి నుంచి పలు క్రేజీ ప్రాజెక్టులు రానున్నాయి.

# రోలెక్స్‌ని జీరోని చేసిన తారక్ కొత్త లుక్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇటీవల రెండు కారణాలతో నిరంతరం చర్చల్లోకొస్తున్నాడు. ఒకటి మారిన అతడి రూపం.. రెండోది కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందస్తున్న డ్రాగన్. అయితే తారక్ మారిన రూపానికి కారణం కూడా డ్రాగన్. ఈ సినిమా కోసం తారక్ తన సర్వస్వాన్ని అర్పిస్తున్నాడు. రేయింబవళ్లు కఠోరంగా మేకోవర్ కోసం శ్రమిస్తున్నాడు. ఇందులో అతడు మాఫియా డాన్‌లకే తాతలా కనిపిస్తాడు! అంటూ ఒకటే గుసగుస వినిపిస్తోంది. ఏది ఏమైనా తన మేకోవర్ కోసం తారక్ ఎంతగా శ్రమిస్తున్నాడో అతడి వాలకం చెబుతోంది. ఇటీవలికాలంలో ఎన్టీ ఆర్ పూర్తిగా సన్నబడి పోయాడు. ముఖాకృతి అనూహ్యంగా మారిపోయింది. ముఖ కవళికల్లో చాలా మార్పు కనిపించింది. అయితే ఇదంతాకఠినమైన డైట్,శారీరక శ్రమ కారణంగావచ్చినమార్పుమాత్రమేననిఫిట్నెస్ఔత్సాహికులుభావిస్తున్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com